కర్నూలు | నంద్యాల
వార్త
6 జూన్ , 2023 మంగళవారం పేజీలు 4

# తొలకరులు మరింత జాప్యం..!

: కానరాని నైరుతి జాడ
: ఇంకా కేరళ తీరాన్ని తాకని రుతుపవనాలు
: రాష్ట్రంలో వర్షాలకు వారం నుంచి పది రోజుల సమయం

**కర్నూలు, జూన్ 5, ప్రభాతవార్త :** అన్నదాత ఎంతో ఆశగా ఎదురుచూసే నైరుతి రుతుపవనాలు ఇంకా కనుచూపు మేరలో కనిపించడం లేదు. అవి ఎప్పుడు వస్తాయి.. తొలకరులు ఎప్పుడు కురుస్తాయి... విత్తనం ఎప్పుడు నాటాలి... పంట ఎప్పుడు రావాలి... ఇది ఇప్పటి సమస్య. వర్షాలు ఒక వారం పది రోజులు ఆలస్యంగా వస్తే ఏంటి అనుకోవచ్చు కానీ తొలకరులు సకాలంలో కురిస్తేనే వర్షాకాలమంతా వర్షాలు పంటలకు అనుకూలంగా కురుస్తాయి. దీంతో కోతల సమయం వరకు రైతుకు ఇబ్బంది లేకుండా వరుణ దేవుని కనికరం ఉంటుంది. దీంతో రైతన్న చల్లగా ఉంటూ ప్రజలకు కడుపునిండా అన్నం పెడతాడు. అదే రుతుపవనాలు జాప్యం చేస్తే అక్కడి నుండి సమస్య ప్రారంభమై సకాలంలో నీరందక రకరకాల సమస్యలు వస్తాయి. దీంతో పంటలు



అంతంత మాత్రమే పండే అవకాశం ఉంది. సాధారణంగా అండమాన్ తీరంలో నుంచి నైరుతి పవనాలు ప్రారంభమై దేశంలో మొదటిగా కేరళ రాష్ట్రాన్ని తాకుతాయి. జూన్ 1 నుంచి 5వ తేదీ లోపల తాకితే అక్కడి నుంచి ఐదు నుంచి వారం రోజుల పరిధిలో తెలుగు రాష్ట్రాలకు రుతుపవనాలు విస్తరించి వర్షాలు వస్తాయి. ఇంకా కేరళ నుంచి చూస్తే ఋతుపవనాల జాడ కనిపించడం లేదని వాతావరణ శాఖ చెబుతోంది

ఈ ఏడాది నైరుతి రుతుపవనాల రాకలో జాప్యం ఏర్పడింది. సాధారణంగా ప్రతి సీజన్‌లోనూ జూన్ 1వ తేదీ నాటికి క్రమం తప్పకుండా కేరళ వద్ద తీరాన్ని తాకుతుంటాయి నైరుతి రుతుప వనాలు. నాలుగైదు రోజుల్లోనే విస్తరిస్తుం టాయి. ఈ సారి మాత్రం దీనికి భిన్నమైన పరిస్థితులు నెలకొన్నాయి. నైరుతి రుతుప వనాల రాకలో తీవ్ర జాప్యం ఏర్పడింది. దీనికి కారణాలు లేకపోలేదు. అయిదు సంవత్స రాల్లో నమోదైన నైరుతి రుతు పవనాల కదలికలను పరిగణనలోకి తీసుకుంటే- 2018లో మే 29న, 2019లో జూన్ 8న, 2010లో జూన్ 1న, 2022లో జూన్

2లో

## బైకును కారు డీ ఇద్దరు మృతి..

: మగ్గురికి తీవ్ర గాయాలు

**నంద్యాల, జూన్ 5, ప్రభాతవార్త ప్రతినిధి**

బనగానపల్లె ఉన్న తమ బంధువులను చూడటానికి వెళ్లుతు వారిని చూడకుండనే మార్గ మధ్యలో మృత్యువు కారు రూపములో వచ్చి తీసుకుపోవడముతో బంధువులతో కలువకుండనే పరమునకు వేగిన సంఘన కంపమల్ల మెట్ట వద్ద సోమవారము సాంత్రము చోటు చేసుకుంది. దొర్నిపాడు యస్ఐ తిరుపాలు తెలిపిన వివరాల మేరకు దొర్నిపాడు మండంలోని క్రిష్టిపాడు గ్రామానికి చెందిన వుశేనివల్లి తన బార్య పిల్లలతో బనగానపల్లె ఉన్న తమ బంధువులను చూడటానికి ఎపి 04పి 049 నెంబరు గల మోటారు బైకుపై వెళ్లుతుండగా కోవెలకుంట్ల నుండి అళ్లగడ్డ వైపు వెళ్లుతున్న టియస్ 08జేబి 9264 నెంబరు కారు మృత్యు రూపములో ఎదురగూ వచ్చి డీ కొట్టడము జరిగింది.దీనితో బైకు నడపుతున్న వుశేనివలి (40) అతని కుమార్తె వుశేనా(10) అక్కడిక్కడే మృతి చెందగా బార్య మరో ఇద్దరకి తీవ్ర గాయాలు అయినట్లు అయిన చెప్పారు. గాయలు అయిన వారికి అళ్లగడ్డ ప్రభుత్వం అసుపత్రికి తరలించి చికిత్స జరుపుతున్నట్లు అయన చెప్పారు. మరోకరు షేఫ్‌గా బయట పడ్డారన చెప్పారు. బైకుపై అరుమంది వెల్లుతుండగా ఈప్రమాదము చోటు చేసుకున్నట్లు చెప్పారు.వేగముగా వచ్చి డీ కొట్టడముతో బైకు నుజ్జు నుజ్జుగా మారింది. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు అయన చెప్పారు.





# ఈ ఎస్ఐ ఆసుపత్రి .. ఇంకెంత దూరం ..!

**గని కార్మికుల చిరకాల స్వప్నమైన ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటు ఇంకెంత దూరమంటూ కార్మిక కుటుంబాలు ఆవేదన చెందుతున్నాయి. నిత్యం తమ రెక్కల కష్టాన్ని నమ్ముకొని, జానెడు పొట్ట కోసం ప్రమాదాల మధ్య పడరాని పాట్లు పడుతున్న గని కార్మికులకు వైద్యం గాలిలో దీపంలా మారింది. అత్యంత ప్రమాదకరమైన నాపరాతి గనుల్లో పనులు చేయాలంటే కార్మికులకు కత్తిమీద సాములాంటిదే. ఎప్పుడు ఏప్రమాదం ఎటువైపు నుండి ముంచు కొస్తుందో తెలియని పరిస్థితి కార్మికులది. ఇంతటి ప్రమాదకర నాపరాతి గని పనుల్లో కార్మికులకు ప్రమాదాలు సైతం నిత్యకృత్యం. అయితే ప్రమాదానికి గురైన కార్మికులకు సరైన వైద్యం అందించే ఆసుపత్రి అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. మరీ ముఖ్యంగా జిల్లా కేంద్రానికి సుదూరంగా వున్న కొలిమిగుండ్ల, అవుకు మండలాల్లో ప్రమాద సమయాల్లో కార్మికుల ఆక్రందనలు వర్ణనాతీతం.**

*కొలిమిగుండ్ల, ప్రభాతవార్త :*



- ఏళ్లు గడుస్తున్నా పట్టించుకోని ప్రభుత్వాలు
- బనగానపల్లె నియోజకవర్గంలో 50వేలకు పైగా గని కార్మికులు
- కలగానే.. కార్మికుల చిరకాల స్వప్నం
- పిహెచ్‌సిలలో క్షతగాత్రులకు అందని వైద్యం
- ప్రమాదానికి గురైతే కర్నూల్‌కు ప్రయాణించాల్సిందే
- నియోజకవర్గంలో గెలుపోటములు నిర్ణయించేది కార్మికుల ఓట్లే ..!
- అయినా కార్మికుల సంక్షేమంపై నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్న నేతలు

ఎంతో కాలంగా నాపరాతి గనులకు నిలయ మైన బనగానపల్లె నియోజకవర్గంలో ముఖ్య ంగా కొలిమిగుండ్ల మండలంలో ఈ ఎస్ఐ ఆసుపత్రి ఎర్పాటు చేయాలని ఎంతో కాలంగా కార్మిక కుటుంబాలు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తున్నాయి. ఈ విషయంపై అనేక మార్లు జిల్లా అధికారు లకు, ప్రజా ప్రతినిధులకు, రాష్ట్ర మంత్రు లకు, చివరకు గతంలో ముఖ్యమంత్రికి సైతం ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుపై ఈప్రాంత వాసులు విన్నవించారు. అయితే కార్మికుల కల కలగానే మిగిలి పోతోంది. జిల్లాలోనే అత్యధికంగా కొలిమిగుండ్ల, అవుకు, బనగానపల్లె మండలాల్లో నాపరాతి గనులు, పాలిష్ ఫ్యాక్టరీలు విస్తారంగా నెలకొని వున్నాయి. ఇందులో సుమారు 50వేల మందికి పైగా గని కార్మికులుగా ప్రధాన జీవనాధారంగా జీవనం సాగిస్తు వున్నారు. మరోవైపు ఇప్పటికే నెలకొల్పిన సిమెంటు పరిశ్రమలతో పాటు నూతన సిమెంటు పరిశ్రమలు సైతం పెద్ద ఎత్తున ఏర్పాటువుతున్నాయి. వీటి ఆధారంగా కూడా వందలాది మంది కార్మికులు జీవనం కొనసాగిస్తున్నారు. గని కార్మికులు నాపరాళ్ల క్వారీలు, పాలిషింగ్ యూనిట్లు, బండల లోడింగ్ సమయాల్లో బండరాళ్లు మీదపడి ప్రమాదాలకు గురైతే సరైన వైద్యం అంద డంలేదు. స్థానిక పిహెచ్‌సి కేంద్రాల్లో సరైన సిబ్బంది, చికిత్స కూడా అందుబాటులో లేకపోవడం, బనగానపల్లె ఆసుపత్రిలో సైతం కర్నూల్‌కు రెఫర్ చేయడం తప్ప సరైన వైద్యం అందించలేని పరిస్థితి. దీంతో తీవ్ర రక్తస్రావంతో కర్నూల్‌కు వెళ్లే వరకు బాధి తుడి ప్రాణాలు దక్కుతాయన్న ఆశ లేకుండా పోతోంది. గతంలో ప్రమాద సమయాల్లో అధిక రక్తస్రావం కారణంగా అనేక మంది కార్మికులు మృత్యువాత పడిన సంఘటనలు కోకొల్లోలు. ఈ పరిస్థితుల నేపథ్యంలో బనగానపల్లె నియోజకవర్గంలో, ముఖ్యంగా కొలిమిగుండ్ల మండలంలో ఈఎస్ఐ ఆసు పత్రిని ఏర్పాటు చేయాలని చాలా కాలంగా గని కార్మిక సంఘాలు, సిపిఎం నాయకులు, ప్రజా సంఘాలు డిమాండ్ చేస్తూ వస్తు న్నారు. అయితే పాలకులు ఏమాత్రం పట్టించుకోక పోవడంతో కార్మికుల కష్టాలు తొలగడంలేదు.

• వివరాలు 2లో

## మండల అభివృద్ధికి.. కృషి చేయండి

– మంత్రి గుమ్మనూరు జయరాం

**ఆలూరు, జూన్ 5, ప్రభాతవార్త :** చిప్పగిరి మండల అభివృద్ధికి కృషి చేయాలని రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి గుమ్మనూరు జయరాం అన్నారు. సోమవారం పట్టణంలోని మంత్రి క్యాంపు కార్యాలయంలో మంత్రి జయరాంను చిప్పగిరి నూతన ఎంపిడిఓ సివి కొండయ్య మర్యాద పూర్వకంగా కలిసి పూలబొకేను అందచేశారు. ఈ సందర్భంగా పలు అంశాలపై మంత్రితో ఎంపిడిఓ చర్చించారు. అలాగే మంత్రి జయరాం మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతిఒక్కరికి అందించాలన్నారు. అలాగే మండల అభివృద్ధికి కృషి చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రి సోదరుడు గుమ్మనూరు నారాయణస్వామి, మార్కెట్‌యార్డు చైర్మన్ గుమ్మనూరు నారాయణ తదితరులున్నారు.



## ప్రతి సమస్యను క్షేత్రస్థాయిలో పరిశీలించాలి

- జిల్లాలో రెవిన్యూ సమస్యలు అధికంగా ఉన్నాయి : జిల్లా కలెక్టరు




**నంద్యాల, జూన్ 5, ప్రభాతవార్తః** జగనన్నకు చెబుదాం స్పందన ఫిర్యాదులను నాణ్యతతో త్వరిత గతిన పరిశీలించాని ఆర్జీదారులు సంతృప్తి చెందేస్థాయిలో ఆర్జీలు ఉండాలని జిల్లా కలెక్టరు డా.మనజీర్ జిలాని సమూన్ సంబంధిత అధికారులను అదేశించారు. సోమవారం కలెక్టరు కార్యాలయంలో స్పందన కార్య క్రమంలో జాయింట్ కలెక్టరు టి నిశాంతితో కలిసి అర్జీలు స్వీకరించారు. ఈసందర ్భంగా ఆయన మాట్లాడుతూ స ్పందన కార్యక్రమంలో దరఖాస్తులు నాణ్యతతో గడువులోగ పరిష్కరించాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి జగనన్నకు చెబుదాం కార్యక్రమాన్ని ప్రారంభించార న్నారు. ఇందులో నమోదు అయిన ధరఖాస్తులను 24 గంటల్లో ఓపెన్ చేసి అంగీకరించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టరు సూచించారు. రీ ఓపెన్ అయిన ధరఖాస్తులన్నింటిని ఆర్జీదారులు సం తృప్తి చెందే స్థాయిలో ఉండాలన్నారు. ప్రజాసమస్యల పరిష్కార వేదికలో కొన్ని నందికోట్కూరు మండలం కోనేటమ్మపల్లె నివాసి బోరెల్లి సీతమ్మ సర్వేనం.625లో ఎకర భూమి ఉందని నాపేరుమీదనే పాస్‌బుక్కుఉందని కొందరు వ్యక్తులు నా పొలంలోకి రానివ్వడం లేదని కలెక్టరుకు ఫిర్యాదు చేశారు. చాగలమర్రి మండలం శెట్టివీడు గ్రామంలో ఎస్సీ మహిళ తప్పెట రాణి తన రేషన్‌కార్డులో తలారి పుష్పాలరాణి తప్పుగా పడిందని హౌసింగ్ బిల్లు రావడం లేదని అధార్‌కార్డు ప్రకారం మార్పుచేయాలని కోరారు. అవుకు మండలం సుంకేసుల గ్రామ నివాసి కంబగిరి రాముడు తాను పోలియో వ్యాధితో బాధపడుతూ రెండు కాళ్ళు పనిచేయక మంచానికే పరిమితం అయ్యానని మెడికల్ బోర్డు సర్టిఫికెట్ మంజూరు చేయలని కోరారు. ఇంకా ఈకార్యక్రమంలో 213 మంది అర్జీ దారు లు తమ సమస్యల పరిష్కారానికి జిల్లా కలెక్టరుకు వినతులు ఇచ్చారు. సమా వేశంలో జడ్పీడిప్యూటి సిఇఓ సుబ్బారెడ్డి, డిఆర్వో పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## మనం నాటే ప్రతి మొక్క వృక్షాలుగా మారి మన పిల్లలకు నీడనిస్తాయి



**నంద్యాల, జూన్ 5, ప్రభాతవార్త ప్రతినిధి :** మనము ఇప్పుడు నాటే ప్రతి మొక్క మన బావితరాలకు, మన పిల్లల నీడ నిస్తాయని జిల్లా కలెక్టరు మనజీరుజిలాణి, యస్‌పి రఘువీరారెడ్డి ,కౌన్సిరు శిల్పానాగినిరెడ్డిలు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవమును పురస ్కరించుకుని స్థానిక యస్‌బిఐ కాలనివద్ద ఉన్న చెరువు గట్టు వద్ద జిల్లా కలెక్టరు మనజీరుజిలాణి, జిల్లా యస్ రఘువీరారెడ్డి, కౌన్సిలరు శిల్పానాగిరెడ్డి, డియస్‌పి మహేశ్వరెడ్డిలు మొక్కలు నాటారు. ఈసందర్భముగా కలెక్టరు, యస్‌పిలు మాట్లాడుతూ పర్యావరణాన్ని పరిరక్షణ అందరి బాద్యత అన్నారు. అందుకే ప్రతి ఒక్కరు వీలైనన్ని మొక్కలు నాటాలన్నారు. ఇది సరదా కోసం కాకుండా బాద్యతగా తీసుకుని నాటాలని చెప్పారు. మనమందరము ఇప్పుడు నాటే ప్రతి మొక్క రాబోవు బావితరాల వారికి నీడ నిస్తాయని చెప్పారు. మొక్కల వల్ల బహుళ ప్రయోజనాలు ఉన్నాయని చెప్పారు. మనకు కార్బండయాక్సైడును విడదల చేస్తామని చెప్పారు. అలాగే మనము నాటిన మొక్కలు వృక్షాలుగా మారిన పిదప మేఘాలను సైతము అకర్శించి వర్షాలను అనుకూలింప చేస్తాయని చెప్పారు పర్యావరణ పరిరక్షించి మావన జీవనశైలిని ప్రోత్సహించడానికి బారత ప్రభుత్వం ప్రదానినరేంద్రమోడీ మిషన్ లైఫ్ కార్యక్రమాన్ని ప్రారంబించారన్నారు. జిల్లా అటవీ శాఖ అదికారి వినీత్‌కుమారు మాట్లాడుతూ గత నెల రోజుల నుండి అటవీ శాక అద్వర్యంలో జిల్లా వ్యాప్తంగా 900 కార్యక్రమాలను నిర్వహించామన్నారు. చెరువు ట్టు వెంట ఉన్న కాలిబాటకు నంద్యాల ట్యాంక్ బండ్ అని పేరు పెట్ ్టందుకు బోర్డుతో పాటు దాదాపు 100చెట్లు నాటామన్నారు. రోజు వచ్చే వాకర్సు ఒక అసోషియేషన్‌గా ఏర్పడి ఈ ప్రాంతము అహ్లాదకరముగా కనిపించేలా చర్యలు తీసుకుంటామని చెప్పారు. అనంతరము కౌన్సి లరు శిల్పానాగినిరెడ్డి ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో మున్సి పల్ కమీషనరు రవిచంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## పేదోళ్ళకు గూడుకల్పించాలనే సిఎం సంకల్పం

- ప్రజలకు సంక్షేమ పథకాలు సంతృప్తి

**నంద్యాల, జూన్ 5, ప్రభాతవార్తః**

పేదోళ్ళకు గూడు కల్పంచాలనే బృహత్తరమైన సంకల్పంతోరాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి చేస్తున్నారని నంద్యాల శాసన సభ్యులు శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి అన్నారు. సోమవారం 9వ వార్డులో గడప గడపకు మన ప్రభుత్వం 110వ రోజుకు చేరుకుంది. ఆ వార్డు కౌన్సిలర్ దండే నాగమ్మ దండే సుధాకర్, కో-అప్సన్ సభ్యులు పడగండ్ల సుబ్రమణ్యం, అర్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో గడప గడప ప్రభుత్వ కార్యక్రమంలో ఎమ్మెల్యే శిల్పా రవిచంద్రకిశోర్‌రెడ్డి పాల్గొన్నారు. ముందుగా ఆ వార్డు ప్రజలు, నాయకులు కలిసి గజమాలతో స్వాగతం పలికారు. ఇంటింటి మెట్లు ఎక్కుతూ సంక్షేమ పథకాలు అందాయా లేదా అని తెలుసుకుంటూ పర్యటన ముందుకు సాగింది. రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి పేదలకు అందించిన సంక్షేమ పతకాలు ప్రతిపేదవానికి సంతృప్తి ఇచ్చిందని తెలిపారు. మున్సిపాలిటి పరిధిలో పేదల సొంతింటి కల నేరవేర్చిన ముఖ్యమంత్రి అన్నారు. అర్హులైన పేదలందరికి ఇళ్ళ పట్టాలుపంపిణి చేస్తామన్నారు. టిడిపి వారు ఎన్ని కుయక్తులు పడినా సంక్షేమ పథకాలు అందించడడమే ధ్యేయంగా ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర ్మన్‌పాంషావలి, కో-అప్సన్ సభ్యులు దండే బొజ్జయ్య, మా బాష, అమీర్, దండే శ్రీను, మాజీ మార్కెట్‌యార్డు చైర్మన్ సిద్దం శివరాం, గోపాల్, వైసీపీ నాయకులు సలాం బాష, సమ్మద్, విజయ్‌భాస్కర్, మజీద్, జాకీర్ వుశేన్, వైసీపీ నాయకులు ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.



## స్పందనతోనే సత్వర న్యాయం : జిల్లా ఎస్పీ



: విచారణ జరిపి చట్టపరంగా న్యాయం చేస్తాం..
: స్పందన కార్యక్రమానికి 105 ఫిర్యాదులు..

**కర్నూలు క్రైమ్, జూన్05, ప్రభాతవార్త ః** స్పందన కార్యక్రమం ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై త్వరితగతిన స్పందించి పరిష్కరించాలని ఎస్పీ పోలీసు అధికారులను ఆదేశించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ సోమవారం స్పందన కార్యక్రమం నిర్వహించారు. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి స్పందన కార్యక్రమంకు వచ్చిన ప్రజల సమస్యల వినతులను స్వీకరించి ఫిర్యాది దారులతో జిల్లా ఎస్పీ మాట్లాడుతూ వారి యొక్క సమస్య లను అడిగి తెలుసుకున్నారు. స్పందన కార్యక్రమానికి సోమవారం మొత్తం 105 ఫర్యాదులు వచ్చాయి. వచ్చిన ఫిర్యాదుల్లో కొన్ని ఎస్‌పిపి కోర్సు పేరుతో వేర్‌లో ఉద్యోగం ఇప్పిస్తామని చెప్పి ఒక వ్యక్తి డబ్బులు తీసుకోని మోసం చేశాడని కర్నూలు వడ్డేగిరికి చెందిన ఆసిఫ్ ఫిర్యాదు చేశారు. ఒక వ్యక్తి బ్యాంకు రుణాలు ఇప్పిస్తామని చెప్పి చిన్న చిన్న వ్యాప్యారస్తులను మోసం చేస్తున్నాడని కర్నూలు షరీన్ నగర్ కు చెందిన సాధిక్ ఫిర్యాదు చేశారు. ఇంటి దగ్గరే ఉండి బల్బులు ఫిట్ చేసి ఇస్తే నెలకు 15 వేల నుండి 20 వేల ఇస్తామని చెప్పి మోసం చేసిన వ్యక్తి పై చర్యలు తీసుకోవాలని కర్నూలుకు చెందిన నాగపుల్లయ్య ఫిర్యాదు చేశారు. మా ప్లాట్ రికార్డు పరంగా ఉందని ఫీల్డ్‌లోకొ వెళితే ప్లాట్ స్థలం లేదని మమ్మల్ని మోసం చేసిన వారి పై చర్యలు తీసుకోవాలని కర్నూలు జోహరాపురం కు చెందిన జమీలా అహ్మద్ ఖాన్ ఫిర్యాదు చేశారు. స్పందన కార్యక్రమానికి వచ్చిన ఫిర్యాదులన్నింటి పై చట్ట ప్రకారం విచారణ జరిపి బాధితులకు న్యాయం చేస్తామని సమస్యలను త్వరితగతిన పరిష్కరిస్తామని ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జి.కృష్ణ కాంత్ హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో డిఎస్పీ యుంగంధర్ బాబు, లీగల్ అడ్వైజర్ మల్లికార్జున రావు సిఐలు తదితరులు పాల్గోన్నారు.

## శ్రీశైలం కుడి విధ్యుత్ కేంద్రం సన్నద్ధం

**శ్రీశైలంప్రాజెక్టు, జూన్05, ప్రభాతవార్త :**



శ్రీశైలం కుడిగట్టు జలవిధ్యుత్ కేంద్రం వార్శిక మరమత్తు పనులతో సన్నద్ధం చేయడం జరుగుతుందని శ్రీశైలం కుడిగట్టు జలవిధ్యుత్ కేం ద్రం చీఫ్ ఇంజనీరు కె.సుదీర్‌బాబు తెలిపారు. ఈ క్రమంలోనే శ్రీశైలం కుడిగట్టు జలవిధ్యుత్ కేంద్రంలో మొత్తం 7 విధ్యుత్ జనరేటర్లు ఉన్నాయి వాటిలో ఒక్కొక్క యూనిట్ 110 మొగావాట్ల సామర్ధ్యంతో పనిచేస్తాయని వ్యాక్యనించారు. అదే విధంగా 2022-2023 ససంవత్సరంకు గాను విద్యుత్ ఉత్పత్తి టార్గెట్ 1047 మిలియన్ యూనిట్ల ఉందని, మొత్తం జనరేటర్లు 1883 మిలియన్ యూనిట్లు ఉత్పత్తి గావించడం జరుగుతుందని పేర్కన్నారు. కాగా సోమవారంనాటికి అన్ని యూనిట్లు మరమత్తు పనులు చేయడం జరిగిందని వివరించారు. ఈ నేపధ్యాంలోనే 4 యూనిట ్లను ట్రైల్ రన్ కూడా పూర్తి చేయడం జరిగిందని తెలిపారు. వచ్చే వర్షాబావ పరిస్థితిలను దృష్టిలో ఉంచుకోని విధ్యుత్ ఉత్పత్తికి అనువుగా ఉండే విధంగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని చెప్పారు.

# ఎస్పీసార్.... న్యాయం చేయండి..!

- చట్టపరిధిలో న్యాయం చేస్తాం
- స్పందనలో జిల్లా ఎస్పీ

**నంద్యాల క్రైం, జూన్ 5, ప్రభాతవార్తః** నంద్యాల జిల్లా రఘువీర్‌రెడ్డి సార్ మా విన్నపం నంద్యాల టౌన్‌లోని నివాసం ఉంటున్న లక్ష్మీదేవి తన కొడుకుకు జాబ్ వచ్చిందని తనకు 11 లక్షలు అవసరమని వచ్చి నన్ను డబ్బులు అడగగా ఆమె డబ్బులు ఇస్తే తిరిగి ఇవ్వకుండా నానా ఇబ్బందులు పెడుతుందని నంద్యాల టౌన్‌కు చెందిన వేణుగోపాల్‌రెడ్డి జిల్లా ఎస్పీకి ఫిర్యాదు చేశారు. సోమవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం జిల్లా ఎస్పీ నిర్వహించారు. వీటిలో 120 ఫిర్యాదులు ఎస్పీ స్వీకరించారు. జిల్లా నలుమూలల నుంచి వచ్చిన ఫిర్యాదులను సానుకూలంగా విన్నారు. తదనంతరం ఆయన పరిధిలోని అధికారులతో సమస్యలపై స్వయంగా మాట్లాడి సత్వరమే పరిష్కరించాలని అదేశాలు జారీచేశారు. నా భర్త చనిపోయిన తరువాత తను సంపాదించిన అస్తి కేవలం నాకు పిల్లలు లేనికారణంగా నాభర్త తమ్ముడు అతని కుమారులు మాకు అస్తి ఇవ్వాలని బెదిరింపులకు గురిచేస్తున్నారని న్యాయం చేయాలని నంద్యాల పట్టణంలోని రామకృష్ణస్కూల్ ఎదురుగా నివాసం ఉంటున్న జింక భాగ్యలక్ష్మి ఎస్పీకి ఫిర్యాదు చేశారు.

వికలాంగుడి దగ్గరకు జిల్లా ఎస్పీ: ఒక వికలాంగుడు నడవలేని పరిస్థితిలో పోలీస్ స్పందనలో ఫిర్యాదు చేయడానికి వచ్చారు. మానవతా దృక్పదంతో మేం మనుష్యులమే వృత్తి రీత్యా అధికారులమే అంటూ తెలుసుకున్న జిల్లా ఎస్పీ రఘువీర్‌రెడ్డి తన ఛాంబర్ నుండి బయటకు వచ్చి ఫిర్యాదుదారునితో మాట్లాడారు. తక్షణమే అతని సమస్యను సంబంధిత ఐటి కోర్‌టీమ్‌కు కేసును అప్పగించారు. ఫోన్‌కాల్ వివరాలు తెలుసుకొని తక్షణమే సమస్యను పరిష్కరించాలని ఎస్పీ




అదేశాలు జారీచేశారు. ఫిర్యాదులపై అధికారులు తీసుకున్న చర్యలను ఎప్పటికప్పుడు జిల్లా ఎస్పీ కార్యాలయానికి సమాచారం అందించాలని ప్రతిసోమవారం సబ్‌డివిజన్ కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించాలని అధికారులకు అదేశించారు. స ్పందనకు వచ్చిన ఫిర్యాదుదారులకు ఓంకార దేవస్థానం వారు భోజన సౌకర్యాలు ఏర్పాటు చేశారు. ఈకార్యక్రమంలో అడిషనల్ ఎస్పీ అడ్మిన్ జి వెంకటరాముడు, ఎస్‌బి డిఎస్పీ జెవి సంతోష్, ఎస్‌బి సిఐ దస్తగిరి బాబు, ఎస్ఐ హరినాథ్‌రెడ్డి, దిశ పోలీసుస్టేషన్ ఎస్ ఐ దానమ్మలు పాల్గొన్నారు.

## మరో యువతితో ప్రియుడు వివాహం.. ప్రియురాలు అత్మహత్య

: ప్రేమించుకుని వివాహం చేసుకునేందుకు నిర్ణయించుకొన్నారు
: 9,10 తేదీలలో వివాహంకు సంబంధించి శుభలేఖలు పంపిణీ

**పగిడ్యాల, జూన్ 5, ప్రభాతవార్త**

యువతి యువకుడు ఒకే చోట పనిచేస్తూ ఇద్దరికి పరి చయం ఏర్పడింది. పరిచయం ప్రేమగా మారింది. ఇద్దరు దాదాపు 8సంవత్సరాలు ప్రేమించుకున్నారు. చెట్టా పట్టాలు వేసుకుని తిరిగారు. ప్రేమ ప్రణయంగామారి ఈ నెల 9,10 తేదీలలో వివాహం చేసుకునేందుకు శుభలేఖలు బంధుమిత్రులకు అందజేసి వివాహానికి రావాలని ప్రియుడు ప్రియురాలు అహ్వానించడం జరిగింది. వారిమధ్యన ఏమి జరిగిందో ఏమో తెలియదు కానీ ప్రియుడు ప్రియురాలును వదిలి మరోక యువతితో వివాహం జరగడంతో ప్రియురాలు అత్మహత్యాయత్నం చేసుకున్న సంఘటన అదివారం కర్నూలులో చోటు చేసుకుంది. అందుకు సంబంధించిన గ్రామస్తుల కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పగిడ్యాల మండలం ప్రాతకోట గ్రామానికి చెందిన కట్టెల వినోద్‌కుమార్ డిప్లమో చేసి కర్నూలు బైక్‌షోరూం లో పనిచేస్తున్నాడు. కర్నూలులోని విద్యానగర్‌కు చెందిన పద్మావతితో షోరూంలో పనిచేస్తుంది. ఇద్దరికి పరిచయం ఏర్పడింది. ఇద్దరు 8సంవత్సరాలు ప్రేమిం చుకున్నారు. ఒకరిని విడిచి ఒకరు విడిచి పెట్టలేనంతగా ఉన్నారు. వివాహం చేసుకునేందుకు నిశ్చయించుకుని ఈనెల 9,10తేదీలలో వివాహం శుభలేఖలు కూడా పంపిణీ చేయడం జరిగింది. అయితే ఈనేపథ్యంలో ప్రియుడు వినోద్‌కుమార్ ప్రియురాలు పద్మావతిని వివాహం చేసుకోకుండా జూపాడుబంగ్లా మండలం భాస్కరాపురం గ్రామానికి చెందిన యువతితో నాలుగు రోజుల క్రితం వివాహం జరిగిన విషయం తెలియడంతో పద్మావతి అదివారం రాత్రి ప్రియుడు మోసం చేశాడనీ జీవితంపై విరక్తిచెంది అత్మహత్యయ త్నానికి పాల్పడినట్లు గ్రామస్తులు తెలిపారు. పద్మావతిని చికిత్సనిమిత్తం అసుపత్రికి తరలించారు. సమాచారం తెలియడంతో పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు సమాచారం.

# తొలకరులు మరింత జాప్యం..!

**(మొదటి పేజీ తరువాయి ) :**
3వ తేదీన అవి కేరళ తీరాన్ని తాకాయి. ఇప్పుడు- 5వ తేదీ వచ్చిన వాటి జాడ కనిపించట్లేదు. భారత వాతావరణ కేంద్రం ముందుగా వేసిన అంచనాల ప్రకారం ఈ నెల 4వ తేదీ అంటే ఆదివారం నాటికే రుతు పవనాలు కేరళ తీరాన్ని తాకాల్సి ఉంది. ఈ అంచనా తప్పింది. సోమవారం కూడా రుతు పవనాల జాడ కనిపించలేదు. 7వ తేదీ వరకు అవి కేరళ తీరాన్ని తాకకపోవచ్చంటూ వాతావరణ కేంద్రం అభిప్రాయపడింది. దీని ఫలితంగా- రెండు తెలుగు రాష్ట్రాలతో పాటు దక్షిణాదిన ఎండ తీవ్రత ఎక్కడే గానీ తగ్గట్లేదు. కేరళ తీరం వైపుగా రుతు పవనాల కదలికలు స్తంభించిపోవడానికి కారణాలను వెల్లడించింది వాతావరణ కేంద్రం.

అరేబియా సముద్రం ఆగ్నేయ ప్రాంతం గగనతలంపై 5.8 కిలోమీటర్ల ఎత్తున ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. మరో 24 గంటల వ్యవధిలో అది అల్పపీడనంగా మారే అవకాశం ఉంది. క్రమంగా ఈ నెల 8 తేదీ తేదీ నాటికి తుఫాన్‌గా మారొచ్చని వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ ఉపరితల ఆవర్తనం రుతు పవనాల కదలికలపై ఈ ఉపరితల ఆవర్తన ప్రభావం ఉందని స్పష్టం చేసింది. ఈ ఉపరితల ఆవర్తనం- వచ్చే 24 గంటల్లో అల్పపీడనంగా మారుతుంది. అనంతరం క్రమంగా అరేబియా సముద్రం ఉత్తరం వైపునకు తన దిశను మార్చుకుంటుంది. తూర్పు మధ్య భాగంలో వాయుగుండంగా మారుతుందని వాతావరణ కేంద్రం పేర్కొంది. ఈ పరిస్థితులు కేరళ తీరం వైపునకు నైరుతి రుతుపవనాల పురోగతిని తీవ్రంగా ప్రభావితం చేసే అవకాశం ఉందని అంచనా వేసింది. ఎల్‌నినో పరిస్థితులు ఏర్పడినప్పటికీ సాధారణ వర్షపాతం నమోదవుతుందని ఐఎండీ పేర్కొంది. రుతు పవనాల రాకలో జాప్యం ఏర్పడటం వల్ల ఎండ తీవ్రత కొనసాగుతోంది. ఉక్కపోతతో జనం అల్లాడుతున్నారు. రాత్రి ఉష్ణోగ్రతలో పెద్దగా మార్పులేవీ ఉండట్లేదు. ఈ నెల 7వ తేదీ వరకు గరిష్ఠ ఉష్ణోగ్రతలు నమోదవుతాయని వాతావరణ కేంద్రం పేర్కొంది. గాలిలో తేమశాతం గణనీయంగా తగ్గడం వల్ల ఉక్కపోత ఉక్కిరిబిక్కిరి చేస్తోంది.

## 'ఈ ఎస్ఐ ఆసుపత్రి .. ఇంకెంత దూరం ..'

**(మొదటి పేజీ తరువాయి ) :**
**పట్టించుకోని ప్రజా ప్రతినిధులు:** నియోజకవర్గంలో అత్యధికంగా వున్న గని కార్మికుల ఓట్లతో గద్దె నెక్కుతున్న ప్రజా ప్రతినిధులు వారి కష్టాలు తీర్చడంలో నిర్లక్ష్యం ప్రదర్శిస్తున్నారన్న విమర్శలు సర్వత్రా వ్యక్తమవుతున్నాయి. ఏళ్ల గడుస్తూన్నా ఎన్నికైన ప్రజా ప్రతినిధులు ఈఎస్ఐ ఆసుపత్రి ఏర్పాటుపై, కార్మికుల సంక్షేమంపై ఎటువంటి చర్యలు చేపట్టక పోవడాన్ని పలువురు విమర్శిస్తున్నారు. నిరుపేదలైన కార్మికుల కుటుంబాలపై ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు శ్రద్ద వహించి వారి సంక్షేమానికి పాటు పడాలని ప్రజా సంఘాలు, కార్మిక కుటుంబాలు కోరుతున్నారు. ముఖ్యంగా ఈఎస్ఐ ఆసుపత్రి నెలకొల్పి గని కార్మికుల ప్రాణాలను రక్షించాలని కోరుతున్నారు. కార్మికుల కనీస హక్కులు కూడా నాపరాతి గనుల్లో అమలు కావడంలేదని వీటిపై ఆశాఖ అధికారులు దృష్టిపెట్టాలని కార్మిక సంఘాల నాయకులు కోరుతున్నారు.
**దావీదు- సిపిఎం నాయకులు:** గని కార్మికుల పరిస్థితి అత్యంత దుర్భరం. చాలా మంది కార్మికులకు కనీసం గుర్తింపు కూడా లేదు. వారికున్న భీమా, ఇతర ప్రభుత్వ పథకాలు కూడా ఎవ్వరికీ అందడంలేదు. ఇప్పటికైనా ప్రజా ప్రతినిధులు, అధికారులు కార్మికుల సంక్షేమం కోసం కృషి చేయాలి.

## చెట్లను పెంచుదాం..ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించుకుందాం..!

**- ఆలూరు జడ్జి ధరణి**

**ఆలూరు,జూన్ 5,ప్రభాతవార్త :** చెట్లను పెంచుదాం..ప్రజల ఆరోగ్యాన్ని సంరక్షించుకుందామని..ఆలూరు జడ్జి ధరణి అన్నారు. సోమవారం పట్టణంలోని కోర్టు ఆవరణలో పర్యావరణ దినోత్సవంలో భాగంగా న్యాయవాదులతో కలిసి జడ్జి ధరణి మొక్కలు నాటి నీరు పోశారు. ఈ సందర్భంగా జడ్జి ధరణి మాట్లాడుతూ మనం పర్యావరణాన్ని కాపాడితే తిరిగి ఆ ప్రకృతి మనల్ని కాపాడుతుందన్నారు. ప్రతిఒక్కరు ఒక మొక్కను నాటి ఆ మొక్కను సంరక్షించే భాధ్యత తీసుకోవాలని సూచించారు. చెట్లు కార్బన్‌డయాక్స్‌డ్‌ను తీసుకుని ప్రాణవాయువు ఆక్సిజన్‌ను అందిస్తాయని కావున ప్రతిఒక్కరు చెట్లు పెంచాలన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్లు వాయుజీవోత్తమరావు,ప్రవీణ్‌కుమార్,విజయభాస్కర్,ఈరన్నరావు, లక్ష్మీకాంత్,మేకల వీరేష్,రాజేష్ నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## సిఎం జిల్లా పర్యటన వల్ల ఒరిగిందేమీ లేదు

**ఆస్పరి,జూన్ 5,ప్రభాతవార్త :** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి కర్నూలు జిల్లా పర్యటన వల్ల ప్రజాధనం వృదా తప్ప ప్రజలకు ఒరిగిందేమీ లేదని సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు కెవి నారాయణ అన్నారు. సోమవారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక సిపిఎం మండల కమిటీ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోనే అత్యంత వెనుకబడిన ప్రాంతాలైన ఆలూరు,పత్తికొండ నియోజకవర్గ పరిధిలో ప్రజల సాగు,తాగు నీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. వేదావతి రిజర్వాయర్ పనులు ప్రారంభించి కాంట్రాక్టర్‌కు బిల్లులు చెల్లించలేని దీనస్థితిలో ప్రభుత ం ఉందని హంద్రీనీవా ద్వార పిల్లకాలువలు నిర్మించి సాగునీరు అందించడంలో ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కరువు ప్రాంతాలకు ప్రత్యేక నిధులు మంజూరు చేయాలని,జింకల పార్కు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఎం మండల కార్యదర్శి పి హనుమంతు,మండల నాయకులు బాలకృష్ణ,రంగస్వామి,రామాంజనేయులు, మధు,రామాంజనేయులు తదితరులున్నారు.

## ఘనంగా ఏరువాక పౌర్ణమి

**హాలహర్వి,జూన్ 5,ప్రభాతవార్త :** మండలంలోని విరుపాపురం గ్రామంలో సోమవారం ఏరువాక పౌర్ణమి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో భాగంగా ఎద్దులకు వివిధ రంగులతో అలంకరణ చేసి ఎద్దుల పారువేట కార్యక్రమం నిర్వహించారు. పారువేట కార్యక్రమంలో విజయం సాధించిన ఎద్దులను మేళతాళాలతో ఘనంగా ఊరేగించారు. అనంతరం శ్రీ బలగోట బసవేశ్వర స్వామి దేవాలయంలో స్వామి వారికి ఆకుపూజ,పంచామృతిభిషేకం,జలాభిషేకం తదితర పూజలు నిర్వహించారు. సాయంత్రం మంగళారతి,పల్లకి సేవ,కోలాట,నందికోలు ఉత్సవం తదితర పూజలు నిర్వహించి స్వామి వారికి మొక్కుబడులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మోక మల్లి మాట్లాడుతూ ప్రతి ఏటా ఏరువాక పౌర్ణమి సందర్భంగా గ్రామంలో ఎద్దుల పారువేట కార్యక్రమం నిర్వహిస్తామన్నారు. అలాగే బసవన్నకు పూజలు చేసి ఊరేగింపు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామపెద్దలు మాజీ సర్పంచ్ మల్లికార్జున, లింగయ్య,అయ్యాళ్లప్ప తదితరులున్నారు.

## బదిలీ అయిన కానిస్టేబుళ్లకు సన్మానం

**ఆదోనిటౌన్, జూన్05, ప్రభాతవార్త ;** పట్టణంలోని టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో పనిచేస్తున్న ఇద్దరు కానిస్టేబుళ్ల హనుమంతు, విశ్వనాథ్‌లు బదిలీ అవుతున్న సందర్భంగా టూటౌన్ సీఐ శ్రీనివాసనాయక్, ఎస్ఐ చంద్రతో పాటు పోలీసిబ్బంది శాలువా, పూలమాలలతో ఘనంగా సన్మానించారు. టూటౌన్ పోలీస్ స్టేషన్ నుంచి హనుమంతు తుగ్గలికి, విశ్వనాథ్ ఉలిందకొండకు బదిలీ అయ్యారు. ఈ మేరకు సోమవారం స్థానిక పోలీస్‌స్టేషన్‌లో వారికి పూలమాలలు, దుశ్శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగా సీఐ మాట్లాడుతూ బదిలీ అనేది ప్రతి ఉద్యోగికి సర్వసాధారణమన్నారు. ప్రజలకు రక్షణ కల్పిస్తూ మంచి పేరు, ప్రఖ్యాతలు సంపాదించి ప్రజల మన్ననలు పొందినప్పుడే ఉద్యోగికి గుర్తింపు లభిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

## వంకలు,వాగులను కాపాడండి

**పత్తికొండ,జూన్5,ప్రభాతవార్త:** పత్తికొండ పట్టంలోని వంకపోరంపోగు వంకలు,వాగులను కాపాడాలని స్వచ్ఛంద సంస్థ చంద్రలేఖ ఎన్‌రోల్‌మెంట్ అండ్ రూరల్ హెల్త్ సొసైటీ అధ్యక్షుడు రవిచంద్ర కుమార్,నాయిబ్రాహ్మణ సంఘం నాయకులు లింగన్న,జయరాముడులు ఆర్‌డీవో మోహన్‌దాస్‌కు సోమవారం వినతిపత్రం ఇచ్చారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పత్తికొండ పట్టణంలోని పుష్ప ఆసుపత్రి వెనుక భాగంలోని 95 సర్వేనంబర్‌లో వంకపోరంపోగులో అనధికారికంగా బండలు నాటుకోవడం జరిగిందన్నారు.అధికారులు వంకలు,వాగులను కాపాడాలని వారు వినతిపత్రంలో కోరారు.పత్తికొండ తహసీల్దార్ వంకలు,వాగులను కాపాడకుండా ఆక్రమణదారులను ప్రోత్సహిస్తున్నారని వారు ఆరోపించారు.ఎక్కడపడితే అక్కడ కబ్జాలు జరుగుతున్నా తహసీల్దార్ పట్టించుకోవడంలేదని ఎంత కబ్జా జరిగితే అంత ఆదాయం పెరుగుతుందని వారు ఆరోపించారు.ఇలాంటి తహసీల్దార్‌ను తక్షణమే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు.ఒక తహసీల్దార్ స్థానంలో ఉండి తమ కులానికి మాత్రమే పత్తికొండ పట్టణంలో ఏదైనా కబ్జా చేసుకోవచ్చని వారి కులస్తులను ప్రోత్సహిస్తున్నారని వారు ఆరోపించారు.తహసీల్దార్ కులాలను ప్రోత్సహించకూడదని వారు పేర్కొన్నారు.సర్వేనంబర్ 95లో వంకపోరంపోగు పై పత్రికల్లో ప్రచురించినప్పటికి కూడా ఈ తహసీల్దార్ మాత్రం పట్టీపట్టన్నట్లు వ్యవహరిస్తున్నారన్నారు.

## రజక ప్రతిభ పురస్కారాలకు ధరఖస్తు చేసుకోండి

**కర్నూలు క్రైమ్,జూన్,05,ప్రభాతవార్త :** పదవతరగతి లో అధిక మార్కులు సాధించిన కర్నూలు నంద్యాల జిల్లాలోని రజక కులానికి చెందిన విద్యార్థులు జూన్ 31వ తేదీలోపు రజక ప్రతిభ పురస్కారాలకు నమోదు చేసుకోవాలని రజక విద్యసేవా సమితి వ్యవస్థాపక అధ్యక్షులు సిపి వెంకటేష్ పిలుపునిచ్చారు.ఆదివారం కర్నూవలు నగరంలోని జోహారపురం గ్రామ సమీపంలో గల బాలాజీ విల్లాస్ లోని కార్యాలయంలో రజక వ్యిసేవ సమితి చ కార్యాలయంలో రజక ప్రతిభ పురస్కారాలకు సంబంధించిన కరపత్రం ఆవిష్కరణ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా వ్ది సేవా సమితి జిల్లా గౌరవ అధ్యక్షులు గిరిధర్ కుమార్‌లు విచ్చేసా కరపత్రాన్ని ఆవిష్కరించారు.ఈ సందర్భంగా వ్యవస్థాపక అధ్యక్షులు సిపి వెంటేష్ మాట్లాడుతూ కర్నూలు న ంద్యాల జిల్లాలో పదవ నందు 450 ఆపై మార్కులు సాధించిన రజక విద్యార్థులకు ఇంటర్ లో 850 మార్కులు దాటిన విద్యార్థులకు డిగ్రీలో 80 శాతం ఉత్తీర్ణత సాధించిన వారికి మరియు ఎంసెట్ నందు మెడిసిన్ ఇంజనీరింగ్ నందు 10 వేల లోపు ర్యాంకులు సాధించిన రజక విద్యార్థులకు జిల్లా రజక చైతన్య సంగం తరపున గత నాలుగు సంవత్సరాలుగా ప్రతిభ పురస్కారాలను రజక కార్తిక వన మహోత్సవం సందర్భంగా నుంచి ప్రతిభ పురస్కారాలు ఇచ్చేందుకు రజక విద్య సేవా సమితి నీ స్థాపించి ఇక పై ప్రతిభ సాధించిన రజక విద్యార్థులకు విద్య సేవాసమితి పేరిట పురస్కారాలు అందజేయనున్నట్లు సిపి వెంకటేష్ తెలిపారు. ఇతర వివరాలకు 9110396511,, 7780506001, 850027240,, 9642528240,అను నెంబర్‌లకు సంప్రదించ గలరని సిపి వెంకటేష్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు మాలంగిరి గణేష్ కార్యదర్శి ఎల్లన్న అడ్వకేట్ జగదీష్ నాగాటూరు వెంకటేష్ శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## క్రీడాకారులకు ఆర్థిక సహాయం

**ఎమ్మిగనూరు క్రైం, జూన్ 05 ప్రభాతవార్త:**
జాతీయ స్థాయిలో ఫుట్‌బాల్ అండర్-19 క్రీడా పోటీలకు వెళుతున్న నడవలయ్య, సిద్దార్థాలకు పట్టణానికి చెందిన టిడిపి నాయకుడు మాజీ కౌన్సిలర్ వాల్మీకి రామకృష్ణ నాయుడు ఆర్థిక సహాయం అందచేశారు. సోమవారం ఎమ్మిగనూరు పట్టణంలోని స్థానిక జూనియర్ కళాశాల మైదానంలో ఎమ్మిగనూరు ఫుట్ బాల్ అసోసియేషన్ వైఎఫ్ఎ తరుపున ఏర్పాటు చేసిన కార్యక్రమంలో రాష్ట్ర స్థాయిలో సత్తాచాటిన క్రీడాకారులను అభినందించారు. ఈ సంధర్భంగా టిడిపి నాయకుడు రామకృష్ణ నాయుడు మాట్లాడుతూ ఈనెల 9,10,11 తేదిల్లో జరిగే మధ్యప్రదేశ్ లోని ఇండోర్ లో జరిగే పోటీలకు ఎన్నికవ్వడం హర్షణీయమన్నారు. ప్రతిభ కలిగి ఆర్థికంగా వెనుకండిన క్రీడా కారులను ప్రతి ఒక్కరూ ముందుకు వచ్చి తమవంతు ఆర్థిక సహాయాన్ని అందించి తోడ్పాటునివ్వాలని కోరారు. ఈకార్యక్రమంలో న్యాయవాదులు మురళికృష్ణ, ప్రసాద్, కోచ్ మాబుసాబ్, సీనియర్ ఆటగాళ్ల ప్రసాద్, ఈరన్న, రాజు, లతీఫ్ తదితరులు పాల్గొన్నారు.

## అక్రమాలకు పాల్పడుతున్న ఆళ్లగడ్డ ఐసిడిఎస్ సిడిపిఓను సస్పెండ్ చేయాలి

**ఆళ్లగడ్డ, జూన్ 5, ప్రభాతవార్త:** అక్రమాలకు పాల్పడుతున్న ఐసిడిఎస్ సిడిపిఓ తేజశ్వని ఆశాఖ అధికారులు విచారణ చేసి సస్పెండ్ చేయాలని ఎఐటియుసి ఆళ్లగడ్డ కార్యదర్శి భాస్కర్ డిమాండ్ చేశారు. స్థానిక ఎఐటియుసి కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన విలేఖరులతో మాట్లాడుతూ ఐసిడిఎస్ ప్రాజెక్టుకు సిడిపిఓగా విధులు నిర్వహిస్తున్న తేజస్విని తన కార్యాలయానికి రంగులు వేయాలంటూ ప్రతి అంగన్‌వాడీ రూ.250లు, ప్రతి అయా రూ.150లు ఖచ్చితంగా ఇవ్వాలంటూ సమావేశంలోనే నేరుగా అంగన్‌వాడీ టీచర్లకు అదేశాలు జారీచేయడం సరైన పద్దతికాదన్నారు. అంతేకాకుండా సిడిపిఓ సూపర్‌వైజర్లకు సంబంధించి అఫీసు వర్కు ఏదైనా ఉంటే ఒక్కొక్కసారి ఒక్కొక్క అంగన్‌వాడీ టీచర్ అఫీసు పనిచేయాల్సిందే అంటూ చేయని పక్షంలో ఖచ్చితంగా రూ.500లు ఇవ్వాలంటూ బెదిరింపులకు దిగడం లాంటి చర్యలు ఎంతవరకు సమంజసం అన్నారు. సెలవుల్లో వున్నవారికి జీతాలు వేయించి వారిని బెదిరింపు సూపర్‌వైజర్, సిడిపిఓలు వాటలు పంచుకుంటున్నారని ఆయన పేర్కొన్నారు. ఒక ప్రభుత్వ కార్యాలయంలో మర్మమత్తులు చేస్తే బిల్లులు పడే రోజుల్లో బిల్లులు సొమ్ము చేసుకొని ఆ డబ్బులు వాడుకుంటున్నారని పేర్కొన్నారు. ఇలా వసూలు చేయడం సిగ్గుచేటన్నారు. ఈవిధంగా సిడిపిఓలు పెడుతున్న వేధింపులపై ధన దోపిడిపై జిల్లా కలెక్టరు సమగ్ర విచారణ చేసి వారిని సస్పెండ్ చేయాలని భాస్కర్ డిమాండ్ చేశారు. లేనియెడల అంగన్‌వాడీ టీచర్లకు మద్దతుగా పెద్ద ఎత్తున సిడిపిఓ కార్యాలయాని ్న ముట్టడిస్తామని హెచ్చరించారు.

## చంద్రన్న వ్యవసాయాన్ని పండుగ చేయగా..

**- జగనన్న వ్యవసాయన్ని దండగలా చేశారు**

**కర్నూలు న్యూసిటి, జూన్ 5, ప్రభాతవార్త:** చంద్రబాబు నాయుడు వ్యవసాయాన్ని పండుగలా చేయగా జగన్‌మోహన్‌రెడ్డి వ్యవసాయాన్ని దండగలా చేశారని టిడిపి కరూ ్నలు పార్లమెంటు అధ్యక్షులు సోమిశెట్టి వెంకటేశ్వర్లు అరోపించారు. ఏరువాక పౌర్ణమి పురస్కరించుకొని జిల్లా పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ ఏరువాక సందర్భంగా రైతులకు శుభాకాంక్షలు తెలియజేస్తున్నానని ఏరువాక అంటే రైతులకు అతిపెద్ద పండుగ అన్నారు. తొలకరి అసన్న సమయంలో దున్నడానికి సిద్దంగా ఉన్న పంట పొలాన్ని శుద్ధి చేసుకొని సేద్యం మొదలుపెట్టె ఉత్సవం ఏరువాక అన్నారు. జగన్ పాలనలో అన్నదాతలు తీవ్ర సంక్షోభంలో కూరుకుపోయారని పండించిన పంటలకు గిట్టుబాటు ధరలు లేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. మోటార్లకు మీటర్లు పెట్టి రైతుల మెడకు ఉరితాడు బిగిస్తున్నారన్నారు. అన్నదాతను అదుకునేందుకు చంద్రబాబు అనేక పథకాలు ప్రవేశపెడితే జగన్ వాటిని రద్దుచేశారన్నారు. 3 వేల కోట్లతో ధరల స్థిరికరణ నిధి అని చెప్పి రైతులను దగా చేశారని విమర్శించారు. రైతులకు వ్యవసాయ పనిముట్లు అందజేయక వారిని నిలువునా ముంచారన్నారు. కే నాగేంద్రకుమార్, పి రవికుమార్, గున్నా మార్కు, యస్ అబ్బాస్, కె పరమేష్, బాల వెంకటేశ్వర్‌రెడ్డి, నరసింహులు, రామాంజనేయులు, బి రమణ, రామకృష్ణ, స్వామిరెడ్డి, ఈశ్వరయ్య, పాల్గొన్నారు.

## ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం

**బండిఆత్మకూరు, జూన్ 5, ప్రభాతవార్త:** బండిఆత్మకూరు మండలంలోని ఫారెస్టు రేంజ్ కార్యాలయం నందు రేంజర్ నాసిర్ ఝా అధ్వర్యంలో సోమవారం ప్రపంచ పర్యావరణ దినోత ్సవం ఘనంగా నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మండల అధ్యక్షులు దేరెడ్డి చిన్న సంజీవరెడ్డి తహశీల్దార్ ఉమా రాణి, ఎంపిడిఓ వాసుదేవ గుప్తా, బండిఆత్మకూరు ఎస్ ఐ బాబు, హౌసింగ్ ఎఇ సుంకిరెడ్డి, ఎంఇఓ కరిముల్లా, వెటర్నిరీ డాక్టరు అనుషా, ఏఓ స్వాతీ, రాఘవేంద్ర హైస్కూల్ కరస్పాండెంట్ బిజ్జం సుబ్బారెడ్డిలు పాల్గొని ప్రభుత్వం చేపట్టిన లైఫ్ స్టైల్ ఫర్ ఎని ్వరాన్‌మెంట్ కార్యక్రమంలో భాగంగా ప్రపంచ పర్యావరణ దినోత ్సవం జరుపుకొని పర్యావరణ పరిరక్షణ ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కార్యాలయ అవరణలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడాల్సిన బాద్యత మనందరి మీద ఉందని పర్యావరణాన్ని కాపాడితే అది మనల్ని కాపాడుతుందన్నారు. ప్రతిఒక్కరు మొక్కలు నాటడం బాధ్యతగా తీసుకొని వాటిని సంరక్షించాలన్నారు. ప్లాస్టిక్ ఉపయోగాన్ని తగ్గించి వాటికి క్లాత్‌బ్యాగులను,ఉపయోగించాలన్నారు. ఈకార్యక్రమంలో ఎఫ్ఎస్ఓలు సుబ్బయ్య, రవీంద్రనాయక్, తేజ, ఎఫ్‌బిఓలు మదర్‌సాహేబ్, రామకృష్ణ, రమణ, హైమావతీ, ప్రసన్న, నర్సరీ వర్కర్లు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన

**వెల్దుర్తి,జూన్5,ప్రభాతవార్త :** స్థానిక శాఖా గ్రంథాలయంలో నిర్వహిస్తున్న సమ్మర్‌క్యాంప్‌లో భాగంగా సోమవారం పర్యావరణ పరిరక్షణ దినోత్సవం గ్రంథాలయాధికారిణి కవితబాయి ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా పర్యావరణ పరిరక్షణపై విద్యార్థులకు అవగాహన కల్పించారు.మొక్కలు నాటడం,నీటిని వృధా చేయకుండా చూడాలన్నారు.ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## భీమా రంగంలో 30 శాతం ఫ్యామిలీ పెన్షన్ ఇవ్వాలి

**నంద్యాల విద్య, జూన్ 5, ప్రభాతవార్త:** కేంద్ర ప్రభుత్వం తమ పరిధిలో పనిచేస్తున్న నిరుద్యోగులకు, బ్యాంకులకు మరి కొని ్న సంస్థల్లో ఇప్పటికే ఫ్యామిలీ పెన్షన్ 30 శాతం అమలు చేస్తున్నారని ఎల్ఐసి 2019 నుంచి యజమాన్యం 2021 నుంచి జనరల్ ఇన్సురెన్సు సంస్థల యజమాన్యం 30 శాతం ఫ్యామిలీ పెన్షన్ చెల్లించాలని డిమాండ్‌చేస్తు సోమవారం ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డికి వినతిపత్రం అందజేశారు. కేంద్ర ఆర్థికశాఖ మంత్రి నిర్మలా సీతారామన్‌కు కూడ ఇదే లేఖను పంపి వారి కోరారు. కేంద్ర ఆర్థికశాఖలోని డిపార్టుమెంటల్ అఫ్ ఫైనాన్సియల్ సర్వీసెస్‌కు సిఫారసు చేశాయని అయినా ఇంతవరకు అమోదం రాలేదని తెలిపారు. దేశవ్యాప్తంగా చాల మంది ఫ్యామిలీ పెన్షనర్లు చనిపోయారని పేర్కొన్నారు. ఫ్యామిలీ పెన్షన్‌పెంపుపై వెంటనే సానుకూల నిర్ణయం తీసుకోవాలని ఎల్ఐసి సంఘ నాయకులు రమేష్, రంగారావు, శేషగిరి, వినతిపత్రాన్నిఅందజేశారు.

## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**చాగలమర్రి,జూన్5,ప్రభాతవార్త:** పర్యావరణ పరిరక్షణ ప్రతిఒక్కరి బాధ్యత అని మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్ తులశమ్మ,ఎంపిపి వీరభద్రుడులు తెలిపారు.టీఎఫ్‌వో వినీత్ కుమార్,రుద్రవరం రేంజర్ శ్రీపతి నాయుడు ఆదేశాల మేరకు బివనిపెంట సెక్షన్ ఫారెస్టర్ ప్రసన్న ఆధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని సోమవారం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా స్థానిక తహసీల్దార్ కార్యాలయ ఆవరణంలో సర్పంచ్,ఎంపిపి, తహసీల్దార్ విజయ్‌కుమార్,ఉపసర్పంచ్ మహమ్మద్ సోహేల్‌లు మొక్కలు నాటి పర్యావరణ పరిరక్షణకై ప్రతిజ్ఞ చేశారు.అనంతరం వారు మాట్లాడుతూ ప్రస్తుతం వాతావరణం కలుషితమవుతున్న పరిస్థితుల్లో పర్యావరణ పరిరక్షణ కొరకు ప్రతిఒక్కరు మొక్కలు నాటాలన్నారు.ప్లాస్టిక్ ఉపయోగించడం వల్ల పర్యావరణానికి పెనుముప్పు వాటిల్లుతుందని అందువల్ల ప్లాస్టిక్ ఎవరు వాడరాదన్నారు.పర్యావరణం బాగుంటేనే ప్రజల ఆరోగ్యం బాగుంటుందని అందువల్ల పర్యావరణానికి ప్రతిఒక్కరు సహకరించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి ముల్ల రఫి,ఈవో సుదర్శన్‌రావు,ఎఫ్‌బీవోలు మదన్‌గోపాల్,నాగేష్,సుభాష్,వైసీపీ నాయకులు ఖాదర్ బాషా,బురానుద్దీన్,షబ్బీర్,షరీఫ్,మండల బీసీ సంఘం అధ్యక్షులు శ్రీనివాసుల గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవం

**బనగానపల్లె,జూన్5,ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు.పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిదని అలాగే భావితరాల బతుకులు ఆనందంగా,ఆరోగ్యంగా ఉండాలంటే పర్యావరణ కాలుష్య నివారణ ఎంతైనా అవసరమని వీటి పై ప్రతిఒక్కరు బాధ్యతగా తీసుకుని ఒక్క అడుగు ముందుకు వేయాల్సిన తరుణం వచ్చిందని వృక్షశాస్త్ర అధ్యాపకురాలు వసుంధర విద్యార్థులకు తెలిపారు.అలాగే అధ్యాపకులు డాక్టర్ సూర్యనారాయణరెడ్డి మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని 1973 నుంచి జరుపుకుంటున్నామని అలాగే ఈ సంవత్సరం 50వ పర్యావరణ దినోత్సవాన్ని ప్లాస్టిక్‌రహిత సంవత్సరంగా జరుపుకోవాలని ఐక్యరాజ్యసమితి పిలుపునివ్వడం జరిగిందని ఆయన తెలియజేశారు.అలాగే డాక్టర్ కోటేశ్వరరావుమ మాట్లాడుతూ పర్యావరణాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత మనందరిదని ఆయన తెలియజేశారు.అలాగే డాక్టర్ నాగరాజారెడ్డి మాట్లాడుతూ మన చుట్టు ఉన్న ప్లాస్టిక్‌ను వీలైనంత వరకు వాడకుండా ఆరోగ్యపరమైన వస్తువులను వాడుతూ ప్లాస్టిక్ వినియోగాన్ని తగ్గిస్తూ విద్యార్థులు పర్యావరణ విషయాలను తెలియనివారికి తెలియజేయాలని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు నీతమ్మ,వహీదా,మహేశ్వరరెడ్డి మరియు విద్యార్థిని,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## గోనెగండ్ల ఏవోగా బాధ్యతలు తీసుకున్న జి.హేమలత

**గోనెగండ్ల జూన్ 5 ప్రభాతవార్త :** గోనెగండ్ల ఏవోగా జి.హేమలత సోమవారం విధులలో చేరారు. ఈ సందర్భంగా ఆమె కార్యాలయాన్ని సందర్శించి ఏవోగా బాధ్యతలు తీసుకున్నారు.అంతకు ముందు ఎమ్మిగనూరు ఏడీఏ మహమ్మద్ ఖాద్రీని కలసి పూలబొకే ఇచ్చి ఆయన సమక్షంలో నూతన ఏవోగా బాధ్యతలు తీసుకున్నారు. అనంతరం పురుగుమందుల షాప్ డీలర్లు,ఏవో కార్యాలయ సిబ్బంది బదిలీపై వచ్చిన ఏవో జి.హేమలతను కలిసి పూలబొకే ఇచ్చి ఘన స్వాగతం పలికారు.మద్దికేరలో ఏవోగా పనిచేస్తూ గోనెగండ్ల ఏవోగా బదిలీ అయ్యారు.ఇక్కడ పనిచేస్తున్న రాజాకిశోర్ ఎమ్మిగనూరుకు బదిలీపై వెళ్లారు. ఏవో హేమలత మాట్లాడుతూ నిరంతరం ప్రజల కోసం అందుబాటులో ఉంటానని , ప్రజలు ఏవైన సమస్యలు ఉంటే నేరుగా కార్యాలయానికి వచ్చి తనను సంప్రదించి సమస్యలు పరిష్కరించుకోవాలని ఆమె తెలిపారు.

## వెబ్‌సైట్‌లో మోడల్ స్కూల్ పరీక్ష హాల్ టికెట్లు

**గడివేముల, జూన్05, ప్రభాతవార్త ;** మోడల్ స్కూల్ పాఠశాలల్లో ఆరో తరగతి ప్రవేశాలకు సంబంధించి పరీక్ష హాల్ టికెట్లను అందుబాటులోకి వచ్చాయని గడివేముల ఏపీ మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ శైలజ తెలిపారు. ఈ మేరకు సోమవారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. 2023-24 విద్యా సంవత్సరానికి ప్రవేశానికి సంబంధించి పరీక్ష ఈనెల 11వ తేదీన జరగనుందని చెప్పారు. పరీక్ష హాల్ టికెట్లను ఏపీఎంఎస్ డాట్ ఏపీసీఎఫ్ఎస్ఎస్ డాట్ ఇన్ లో పొందుపరిచారని, విద్యార్థులు డౌన్‌లోడ్ చేసుకోవాలన్నారు.

## ప్రజల ద్వారా దుకాణాలను మేమే ప్రారంభిస్తాం

**ఆలూరు,జూన్ 5,ప్రభాతవార్త :** ఆలూరు పట్టణంలో నడిబొడ్డున ప్రభుత్వం కోట్లాది రూపాయలతో నిర్మించిన దుకాణాలను ప్రజల ద్వారా మేమే ప్రారంభిస్తామని సిపిఎం నాయకులు కెపి నారాయణస్వామి,మండల కార్యదర్శి షాకీర్‌లు అన్నారు. సోమవారం సిపిఎం ఆద్వర్యంలో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ దుకాణాలు,ఎంపిడిఓ కార్యాలయం ముందున్న షాపులను వెంటనే బహిరంగ వేలం వేసి ప్రారంభించాలని స్పందనలో తహశీల్దార్ విజయ్‌కుమార్,ఎంపిడిఓ అల్లాబకాష్‌లకు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నియోజకవర్గ కేంద్రమైన ఆలూరు కూరగాయల మార్కెట్ స్థలంలో దాదాపు రూ.1కోటి20లక్షలతో 27షాపులను నిర్మాణం పూర్తి చేసి దాదాపు మూడేళ్లు అయ్యిందన్నారు. అదేవిధంగా ఎంపిడిఓ కార్యాలయం ముందు సుమారు రూ.80లక్షలతో 18షాపులు నిర్మించి సుమారు రెండేళ్లు పూర్తవుతుందన్నారు. కోట్లాది రూపాయల ప్రజాధనంతో నిర్మించిన దుకాణాలను అధికార పార్టీ నాయకులు,గ్రామ సర్పంచ్‌ల మధ్య పంపకాలు కుదరకపోవడం వలన ప్రారంభానికి నోచుకోవడం లేదని వారు ఆరోపించారు. రాష్ట్ర మంత్రి నియోజకవర్గ కేంద్రమైన ఆలూరులో ఇలాంటి సమస్య ఉండడం దురదృష్టకరమన్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు స్పందించి కూరగాయల మార్కెట్‌లో ఉన్న షాపులు,ఎంపిడిఓ కార్యాలయం ముందున్న షాపులకు టెండర్ల ప్రక్రియ పూర్తి చేయాలని లేనిపక్షంలో పెద్దఎత్తున ప్రజానీకాన్ని సమీకరించి ప్రజల చేత ప్రారంభిస్తామని వారు పేర్కొన్నారు. ఈ సమావేశంలో నాయకులు కృష్ణ,మైనా,గోవర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారం కోసమే స్పందన

**హాలహర్వి,జూన్ 5,ప్రభాతవార్త :** ప్రజా సమస్యల పరిష్కారం కోసమే స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తహశీల్దార్ మల్లికార్జున,ఎంపిడిఓ ఆంటోనిలు తెలిపారు. సోమవారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో స్పందన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆయా శాఖల అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి గ్రామాల్లో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ముఖ్యంగా స్పందనలో వచ్చిన అర్జీలను వెంటనే విచారణ జరిపి పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజా సమస్యల పరిష్కారం కోసమే ప్రభుత్వం స్పందన కార్యక్రమం నిర్వహిస్తుందన్నారు. స్పందనలో భూ సమస్యల పరిష్కారం కోసం 10,కొత్త రేషన్ కార్డుల మంజూరు కొరకు 22,ఇంటి స్థలాల మంజూరు కోసం 5అర్జీలు వచ్చినట్లు ఆయన తెలిపారు. అర్జీలను పరిశీలించి అర్హులైన వారికి సంక్షేమ పథకాలు అందేలా చర్యలు తీసుకుంటామని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి మల్లికార్జున,పిఆర్ఏఈ వెంకటేశ్వర్లు,ఆయా గ్రామాల విఆర్ఓలు తదితరులు పాల్గొన్నారు.

## 'అల్ట్రాటెక్‌లో ఘనంగా పర్యావరణ దినోత్సవం ..'

**కొలిమిగుండ్ల, జూన్ 5, ప్రభాతవార్త :**
మండలంలోని అల్ట్రాటెక్ సిమెంట్ పరిశ్రమలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని సోమవారం వైభవంగా నిర్వహించారు. అల్ట్రాటెక్ ప్రతినిధుల ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గొర్విమానుపల్లె గ్రామ సర్పంచ్ రామాంజనేయులు, బోయ జగన్, సుంకప్ప తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. పర్యావరణ సమతుల్యత కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నపాటి, పెంచాలని వక్తలు పెర్కొన్నారు. పెరుగుతున్న కాలుష్యాన్ని నియంత్రించాలంటే మొక్కల పెంపకమే శరణ్యమని వారు పెర్కొన్నారు. అల్ట్రాటెక్ సిమెంటు పరిశ్రమ పర్యావరణ పరిరక్షణ కోసం తనవంతు కృషి ఎప్పుడూ చేస్తూనే వుంటుందని అన్నారు.

## మొక్కలను రక్షించి పర్యావరణాన్ని కాపాడుకుందాం..!

**ఆదోని రూరల్,జూన్ 5,ప్రభాతవార్త**

మొక్కలను రక్షించి పర్యావరణాన్ని కాపాడుకుందామని ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాసులు అన్నారు. ప్రపంచ పర్యావరణ దినోత్సవం పురస్కరించుకుని సోమవారం ఎస్ఎఫ్ఐ ఆద్వర్యంలో మొక్కలు నాటడం జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎస్ఎఫ్ఐ చదువు పోరాటం మాత్రమే కాదని సమాజ శ్రేయస్సు కోసం పాటుపడుతుందన్నారు. పిల్లలకు ఆస్తులు,అంతస్తులు ఇవ్వకున్నా బ్రతుకుతారని కానీ ఆక్సిజన్ లేకుండ బ్రతకలేరని కావున పర్యావరణాన్ని కాపాడుకోవాలన్నారు. ప్రతిఒక్కరు ఒక మొక్కను నాటి దానిని సంరక్షించే భాద్యత తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు గణేష్,నాగరాజు,వీరేష్,గౌస్,శశి,విష్ణు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలను అరికట్టాలి

**మద్దికెర,జూన్ 5,ప్రభాతవార్త**

నకిలీ విత్తనాలను అరికట్టాలని జిల్లా కౌలురైతు సంఘం అధ్యక్షులు హనుమప్ప అన్నారు. సోమవారం మండల కేంద్రమైన మద్దికెరలోని వ్యవసాయ శాఖ కార్యాలయం నందు సిపిఐ నాయకులు,కార్యకర్తలు పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రస్తుత ప్రభుత్వ హయాంలో నకిలీ విత్తనాల సరఫరా పెద్దఎత్తున దోపిడి జరుగుతుందన్నారు. నకిలీ విత్తనాలను అరికట్టడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. మండలంలో వేలాది మందిరైతులు నకిలీ విత్తనాలు, ఎరువులు వేసి అధిక మొత్తంలో నష్టపోయిన సంఘటన గతంలో చూశామని ప్రస్తుతం ఇలాంటి సంఘటనలు చోటు చేసుకోకుండ ప్రభుత్వం తగు జాగ్రత్తలు తీసుకుని రైతుల కోసం ప్రభుత్వం పనిచేయాలని డిమాండ్ చేశారు. నకిలీ విత్తనాలు నాణ్యతలేని విత్తనాలు అమ్మే వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయాలన్నారు. ప్రతి ఎరువుల దుకాణం నందు ధరల పట్టిక ఉండేలా అధికారులు చూసుకోవాలని అలాగే పంటకు తగ్గ గిట్టుబాటు ధర కల్పించి రైతుల మొహంలో చిరునవ్వు చూసేలా ప్రభుత్వం పనిచేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల సిపిఐ నాయకుడు నాగరాజు,కోదండ రాముడు,వీరాంజనేయులు,పక్కీరప్ప,సుధాకర్ తదితరులున్నారు.

## పాఠశాలలకు జగనన్న విద్యాకానుక పంపిణీ

**పగిడ్యాల, జూన్ 5,ప్రభాతవార్త :** పగిడ్యాల మండలంలోని ప్రభుత్వ పాఠశాలలకు రెండవ రోజు సోమవారం జగనన్న విద్యాకానుక పంపిణీ చేసినట్లు మండల విద్యాశాఖాధికారి సుభాన్ తెలిపారు. ప్రతిపాఠశాలకు పాఠ్యపుస్తకాలు యూనిఫామ్స్, బెల్టులు, డిక్షనరీలు సరఫరాచేయడం జరిగిందనీ మండల విద్యాశాఖాధికారి సుభాన్ తెలిపారు. అనంతరం మండలంలోని పాఠశాల ప్రధానోపాధ్యాయులతో జగనన్న విద్యాకానుక కిట్ల సరఫరా, మనబడి నాడు నేడు కు సంబంధించిన సమీక్షా సమావేశం మండల విద్యాశాఖాధికారి సుభాన్ నిర్వహించారు. ఈ సంమావేశంలో పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఎంఐఎస్‌లు పాల్గొన్నారు.

## అక్రమంగా రవాణా చేస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

**ఆదోని రూరల్,జూన్ 5,ప్రభాతవార్త**

మండల పరిధిలోని సాదాపురం గ్రామ శివారులో గుత్తిశాల చర్చి వెనుక అక్రమంగా రవాణా చేస్తున్న రేషన్ బియ్యంను స్వాధీనం చేసుకున్నట్లు పోలీసు,రెవెన్యూ అధికారులు తెలిపారు. సాదాపురం గ్రామ శివారులో గుత్తి శాల చర్చి వెనుక బహిరంగ ప్రదేశంలో ఆదోని పట్టణానికి చెందిన గొల్ల రాజశేఖర్ 128సంచుల బియ్యం మొత్తం 63.50క్వింటాళ్ల రేషన్ బియ్యం నిల్వను పోలీసు అధికారులు మరియు రెవెన్యూ సిబ్బంది కనుగొని సదురు రేషన్ బియ్యాన్ని స్వాధీనం చేసుకుని గొల్ల రాజశేఖర్‌పై మరియు అతనికి సహకరించిన మాన్వి గ్రామానికి చెందిన వినోద్‌కుమార్‌పైన డిప్యూటీ తహశీల్దార్ పి వలిభాషా ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశారు.

## వాయిదా పడ్డ సర్వసభ్య సమావేశం

**ఆస్పరి,జూన్ 5,ప్రభాతవార్త**

సోమవారం జరగాల్సిన మండల సర్వసభ్య సమావేశం వాయిదా పడినట్లు ఇంచార్ ్జ ఎంపిడిఓ రాధ,ఎంపిపి సుంకర ఉమాదేవిలు సోమవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ సమావేశానికి సరైన కోరం లేకపోవడంతో వాయిదా వేసినట్లు ఆమె తెలిపారు. సమావేశం ఎప్పుడు జరపాలన్నది త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు. డిప్యూటీ తహశీల్దార్ రమణబాబు,ఈఓఆర్‌డి సూర్యనరసింహరెడ్డి,వివిధ శాఖల అధికారులు,సర్పంచ్‌లు,ఎంపిటిసిలు వున్నారు.

## సచివాలయ ఉద్యోగిపై కేసు నమోదు

**హాలహర్వి,జూన్ 5,ప్రభాతవార్త**

మండల పరిధిలోని నిట్రవట్టి సచివాలయంలో పనిచేస్తున్న ఇంజనీరింగ్ అసిస్టెంట్ శివయ్యపై కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ విజయ్‌కుమార్ సోమవారం విలేకర్లకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిట్రవట్టి ఇంజనీరింగ్ అసిస్టెంట్ శివయ్య ఏఎన్ఎం రాజలక్ష్మిని ప్రేమించి మోసం చేశాడని అంతేకాకుండ మరో అమ్మాయితో పెళ్లి చేసుకుని ఏఎన్ఎం రాజలక్ష్మిని మోసం చేయడంతో భాదితురాలు రాజలక్ష్మి ఇచ్చిన ఫిర్యాదు మేరకు శివయ్యపై 417,376సెక్షన్ల కింద కేసు నమోదు చేసినట్లు ఆయన తెలిపారు. అలాగే భాదితురాలు రాజలక్ష్మిని కూడా మెడికల్ టెస్టుకు పంపించామని తెలిపారు.

## నాణ్యమైన వేరుశనగ కాయలను పంపిణీ చేయాలి

**- టిడిపి మండల కార్యదర్శి తిరుపాల్ నాయుడు**

**తుగ్గలి,జూన్ 5,ప్రభాతవార్త :** ఖరీఫ్ సీజన్‌లో రాష్ట్ర ప్రభుత్వం రైతులకు రాయితీతో అందిస్తున్న వేరుశనగ విత్తనాలను నాసిరకం కాకుండ నాణ్యమైన విత్తనాలను పంపిణీ చేయాలని టిడిపి మండల అధ్యక్షుడు తిరుపాల్ నాయుడు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన తుగ్గలిలో తహశీల్దార్ కార్యాలయంలో తహశీల్దార్ రవికి రైతులతో కలిసి వినతిని అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా రైతుభరోసా కేంద్రాలలో రైతులకు సబ్సీడీ వేరుశనగ విత్తనాలను అందిస్తున్నామని గొప్పలు చెప్పుకుంటుందే తప్ప రైతులకు నాణ్యమైన వేరుశనగ విత్తనాలు పంపిణీ చేయడంలో పూర్తిగా విఫలమైందన్నారు. నాసిరకం వేరుశనగ విత్తనాలతో రైతుల నడ్డి విరుస్తుందన్నారు. నాసిరకం విత్తనాల వల్ల రైతులు ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవాల్సి వస్తుందని,నాసిరకం విత్తనాలు భూమిలో రైతు విత్తడం వల్ల అవి మొలవక వేరే వాటిని భూమిలో విత్తుకోలేక రైతులు వేసిన పంట పండక అప్పుల ఊబిలో రైతు కూరుకుపోయి తన కుటుంబాన్ని పోషించుకునేందుకు వలస వెళ్లాల్సిన దుస్థితి దాపరిస్తుందన్నారు. రాష్ట్ర ప్రభుత్వం రైతాంగాన్ని దృష్టిలో ఉంచుకుని నాసిరకం వేరుశనగ విత్తనాలు కాకుండ నాణ్యమైన విత్తనాలు పంపిణీ చేసి రైతన్నను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.మై రాముడు,కిష్టయ్య,మునెప్ప, శ్రీరాములు పాల్గొన్నారు.

## భూ రీసర్వేకు రైతులు సహకరించాలి



**హాలహర్వి,జూన్ 5,ప్రభాతవార్త :** ప్రభుత్వం ఎంతో ప్రతిష్ఠాత్మకంగా చేపడుతున్న భూ రీసర్వేకు గ్రామాల్లోని రైతులు సహకరించాలని మండల తహశీల్దార్ మల్లికార్జున అన్నారు. సోమవారం స్థానిక కార్యాలయంలో భూరీసర్వేపై సచివాలయ సర్వేయర్లకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూముల వివరాలు,భూ సమస్యలు తలెత్తకుండ ఉండాలని ప్రభుత్వం రీసర్వే నిర్వహిస్తుందన్నారు. గ్రామాల్లో త్వరలో సమగ్ర భూసర్వే ప్రారంభం అవుతుందన్నారు. కొత్త టెక్నాలజీతో డ్రోన్ కెమెరాల ద్వారా భూముల సర్వే చేయడం జరుగుతుందన్నారు. ఎప్పటికి భూ సమస్యలు రాకుండ భూమి వివరాలు మొత్తం ఆన్‌లైన్‌లో నమోదు చేయడం జరుగుతుందన్నారు. భూ రీసర్వేకు రైతులు సహకరించాలని కోరారు. ఈ సమావేశంలో విఆర్ఓలు లోకవీర్,రామాంజనేయులు,తిప్పన్న,రాఘవేంద్ర స్వామి,ఆయా గ్రామాల సచివాలయ సర్వేయర్లు పాల్గొన్నారు.

## వార్త 27వ వార్సికోత్సవ సంచిక ఆవిష్కరణ





**కోడుమూరు,జూన్ 5, ప్రభాతవార్త :** స్థానిక కెవిఆర్,వివేకానంద డిగ్రీ కళాశాల,శ్రీవెంకటేశ్వర ఇ.ఎం స్కూల్స్‌లో వేరు వేరుగా సోమవారం తెలుగు జాతీయ దినపత్రిక వార్త 27వ వార్సికోత్సవ సంచికను విద్యా సంస్థల యాజమాన్యం,అద్యాపక బృందం సమక్షంలో ఘనంగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ గోట్ల శేఖర్,డిగ్రీ ప్రిన్సిపాల్ విజయకుమార్,శ్రీవెంకటేశ్వర ఇ.ఎం స్కూల్ డైరెక్టర్లు ఎం.రవిప్రకాష్,రామక్రిష్ణలు మాట్లాడుతూ 1996 నుంచి 2023 వరకు పత్రికా సామ్రాజ్యంలో అనేక విజయాలు సాధిస్తూ పాఠకుల హృదయాలలో చెక్కు చెదరని స్థానంను సంపాదించుకున్న ఏకైకా పత్రిక వార్త దినపత్రికన్నారు. వార్త దినపత్రిక ఆవిర్బావమే ఒక సంచలనం,ప్రజల మనోభావాలను ప్రస్పూటించేలా విభిన్నమైనరీతుల్లో వార్తలు ప్రచురించి పాఠకుల జీవితాలలో ఒక భాగం వెలుగొందుతూ వస్తోందన్నారు. ఇలాంటి వార్సికోత్సవ వేడుకలు రాబోయే రోజుల్లో మరెన్నో జరుపుకోవాలని ఆకాంక్షించారు.

**కార్పోరేట్‌కు దీటుగా కెవిఆర్ :** కోడుమూరు పట్టణంలోని కెవిఆర్ జూనియర్ కళాశాలలో గడచిన సంవత్సరాల నుంచి అత్యున్నతమైన స్థానాలు సాధిస్తూ కార్పోరేట్‌కు దీటుగా ఉన్నతమైన స్థానాలను సాధించింది. అలాగే 2022 - 23 విద్యా సంవత్సరంలో ఇంటర్ పరీక్షలలో మండల స్థానంలో టాపర్‌గా నిల్వడం గర్వించతగ్గ విషయమనే చెప్పాలి. అలాగే పిల్లలకు ఎలిమెంటరీ స్థానం నుంచే మంచి విద్యను అందించేందుకు ఆధునిక పద్దతులతో విద్యను అందించేందుకు శ్రీవెంకటేశ్వర ఇ.ఎం స్కూల్ ముందుకు రావడం అభినందనీయం అని చెప్పవచ్చు. ఈ కార్యక్రమంలో కెవిఆర్,వివేకానంద డిగ్రీ కళాశాల,శ్రీవెంకటేశ్వర ఇ.ఎం స్కూల్ అద్యాపక బందం కె.సుదర్శన్‌బాబు,సుబాహాన్,నాగరాజు,భాస్కర్‌రావు,మధు,కె.ఇ మానస,ఎస్.జి ప్రియాంక,నాగాసుధ,మమతా,శిరోమణి,బేబి పద్మనీ,లత,వరలక్ష్మీ,రాధిక,విజయ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతిఇంటా చెట్టు - ఊరంతా వనం

**నంద్యాల హాస్పటల్, జూన్ 5, ప్రభాతవార్త:** స్థానిక నందమూరినగర్‌లోని స్టార్ సొసైటి అధ్వర్యంలో నిరాశ్రయుల వసతి గృహం నందు ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమానికి ప్రముఖ సైకాలజిస్టు తుమ్ముల పుల్లయ్య విచ్చేసి పర్యావరణ అవశ్యకత మరియు ప్లాస్టిక్ నిషేదం గురించి, చెట్ల వల్ల కలుగు లాభాల గురించి పిల్లలకు క్లుప్తంగా వివరించారు. అనంతరం నందమూరినగర్‌లో వీధుల వెంట విద్యార్థులచేత ర్యాలీ నిర్వహించారు. ప్రతి ఇంట చెట్టు ఊరంతా వనం అంటూ ర్యాలీ స్లోగన్లు పిల్లలతో పలికించారు. ఈకార్యక్రమంలో స్టార్ సొసైటి అధ్యక్షురాలు వై రాజేశ్వరమ్మ, ఆరోగ్యమిత్ర ఓ సంపత్‌కుమార్, సిబ్బంది ఎన్ఐపి రాజు, వార్డన్ నాగలక్ష్మి, స్టార్ సొసైటి కార్యదర్శి గడ్డం సుబ్బరాయుడు, విద్యార్థులు పాల్గొన్నారు.

## నూతన వ్యవసాయ అధికారి భాధ్యతలు స్వీకరణ



**మద్దికెర,జూన్ 5,ప్రభాతవార్త :** మండల కేంద్రానికి నూతన వ్యవసాయ అధికారిగా ఎమ్మిగనూరు ఫాంలో అధికారిగా పనిచేస్తున్న రవి మద్దికెర నూతన వ్యవసాయ శాఖ అధికారిగా సోమవారం భాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలంలో రైతులకు వ్యవసాయానికి సంబంధించిన ప్రతి సమాచారాన్ని ఎప్పటికప్పుడు చేరవేస్తానన్నారు. ప్రభుత్వం రైతుల కోసం అనేక విధాల పథకాలను ప్రోత్సాహకాలను అందిస్తుందన్నారు. ప్రతిరైతు సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో ఇక్కడ విధులు నిర్వహించిన ఏఓ హేమలత గోనెగండ్ల మండలానికి బదిలీ అయ్యారు.

## ఏరియా ఆసుపత్రి వైద్యులపై చర్యలు తీసుకోవాలి



**ఆదోని రూరల్,జూన్ 5,ప్రభాత వార్త :** ఆదోని ఏరియా ఆసుపత్రి వైద్యులపై చర్యలు తీసుకోవాలని బిజెవైఎం రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ ఆచారి అన్నారు. సోమవారం స్పందన కార్యక్రమంలో సబ్ కలెక్టర్‌కి వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ నెల 29న ఆస్పరి మండలం హలిగేర గ్రామానికి చెందిన 9ఏళ్ల భరత్ తేలుకాటుతో హాస్పిటల్‌లో అడ్మిట్ అవడం జరిగిందని అయితే ఆసుపత్రిలో సరైన చికిత్స అందక ఆ బాలుడు మృతిచెందాడన్నారు. ఈ మృతికి ప్రధానంగా డ్యూటీలో ఉన్న వైద్యులే కారణమని వారి కుటుంబ సభ్యులు వాపోయారన్నారు. సరైన వైద్యం అందించి ఉంటే మా బాలుడు బ్రతికేవాడని కుటుంబ సభ్యులు తెలిపారు. ఈ విషయంపై స్థానిక యువజన సంఘాలతో పాటు బిజెవైఎం కూడా ఆరోజు హాస్పిటల్ ముందు ధర్నా చేసి సూపరింటెండెంట్ లింగన్నను ప్రశ్నించడం జరిగిందన్నారు. ఏరియా ఆసుపత్రి వైద్యుల నిర్లక్ష్యం కారణంగానే బాలుడు చనిపోయాడని ఈ బాలుడి మృతిపై ఎవరు భాద్యత వహిస్తారని వారిని నిలదీయడం జరిగిందని సూపరింటెండెంట్ కూడా వైద్యం అందించే సమయంలో డాక్టర్లు ఉన్నారో లేదో నాకు తెలియదు అంటూ నిర్లక్ష్యపు సమాధానం ఇవ్వడం జరిగిందన్నారు. అయితే ఎవరు పట్టించుకోకపోతే ఇక్కడికి వచ్చే పేషెంట్ల పరిస్థితి ఏంటని నిలదీయడం జరిగిందన్నారు. అనంతరం సబ్‌కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా చేసి ఏఓకి వినతిపత్రం అందించడం జరిగిందని కానీ ఇంతవరకు ఆ బాలుడికి న్యాయం జరుగకపోవడంతో స్పందనలో చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. బాలుడి కుటుంబానికి రూ.20లక్షలు ప్రభుత్వం నుంచి ఇప్పించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు కార్యదర్శి అంజయ్యకుమార్,మోహన్,బిజెవైఎం నాయకులు వెంకటేష్,పవన్,వీరేష్,హరి,వీరేష్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలకు రోడ్లు వేయించాలి



**ఆస్పరి,జూన్ 5,ప్రభాతవార్త :** మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్లే రహదారులు అద్వాన్నంగా ఉన్నాయని తక్షణమే వాటికి రోడ్లు వేయించాలని ఎంపిటిసిలు నరసన్న,రహంతుల్లా,ప్రభావతమ్మ, సర్పంచ్ అంజనేయులు డిమాండ్ చేశారు. సోమవారం మండల కేంద్రమైన ఆస్పరిలో స్థానిక గాంధీ పార్కు నుండి టిడిపి ఆద్వర్యంలో ర్యాలీగా వెళ్లి ఎంపిడిఓ,తహశీల్దార్ కార్యాలయాల ముందు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామంలో సిపిడబ్ల్యుఎస్ వాటర్ స్కీం ద్వారా ప్రతి గ్రామంలో తాగునీరు అందించాలన్నారు. మండలంలోని అన్ని గ్రామాలకు లింకు రోడ్లు మంజూరు చేయాలన్నారు. అలాగే మంజూరైన రోడ్లకు మరమత్తులు చేపట్టాలని డిమాండ్ చేశారు. వైసిపి పార్టీ అధికారంలోకి వచ్చి నాలుగేళ్ల పూర్తయినప్పటికీ ఆయా గ్రామాల రోడ్లకు శంకుస్థాపన చేశారు తప్ప పనులు మాత్రం ప్రారంభించలేదన్నారు. ప్రతి గ్రామంలో తాగునీరు,డ్రైనేజీ సమస్య పరిష్కరించి ఆయా గ్రామాలకు రోడ్లను తక్షణమే మరమత్తులు చేపట్టాలన్నారు. గ్రామాల్లో మౌలిక వసతులు కల్పిస్తూ నవరత్న పథకాలను ప్రజలకు సక్రమంగా అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తెదేపా నాయకులు హనుమంతరెడ్డి,క్రిష్ణమూర్తి,మల్లేశప్ప,శివప్ప, మునిస్వామి,మాజీ సర్పంచ్ క్రిష్ణ,రామదాసు తదితరులున్నారు.

## రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం



**ప్యాపిలి జూన్5(ప్రభాతవార్త):** రైతుల సంక్షేమమే వైకాపా ప్రభుత్వ ధ్యేయమని జడ్పిటిసి బోరెడ్డి శ్రీరామ్‌రెడ్డి అన్నారు. ప్యాపిలి సచివాలయంలో సోమవారం రైతులకు సబ్సిడి వేరుశెనగ విత్తనాలను పంపిణి చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ సాగుకు అవసరమైన పనిముట్లను రాయితీలపై అందిస్తున్నారని, అదే విధంగా వ్యవసాయ పెట్టుబడిని రైతుభరోసా పథకం కింద అందిస్తున్న ఘనత ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తూ ముఖ్యమంత్రి రైతు పక్షపాతిగా నిలిచారని, ఏ సీజన్‌లో పంటలను నష్టపోతే అదే సిజన్‌లోనే నష్టపరిహారాన్ని అందిస్తున్నారని స్పష్టం చేశారు. రైతులకు సబ్సిడిపై 30కేజీల వేరుశెనగ విత్తనాల బ్యాగులను రూ1674లకు అందిస్తారని, ప్రతి రైతుకు మూడు బ్యాగులను పంపిణి చేస్తారని వివరించారు. క్వింటం వేరుశెనగ విత్తనం రూ9300లు కాగా సబ్సిడి కింద రూ3,720లు పోను రూ5580లకు అందిస్తున్నారని వివరించారు. సబ్సిడిపై అందిస్తున్న వేరుశెనగ విత్తనాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మార్కెట్‌యార్డు చైర్మన్ రాజా నారాయణమూర్తి, వ్యవసాయ సలహ మండలి చైర్మన్ మెట్టుపల్లె వెంకటేశ్వరరెడ్డి, సచివాలయాల కన్వీనర్ బోరెడ్డి మల్లికార్జునరెడ్డి, మాజీ మార్కెట్ కమిటి వైస్ చైర్మన్ చంద్రశేఖరరెడ్డి , సర్పంచ్ చెవిటి లక్ష్మిదేవి, డోన్ ఏడిఈ అశోక్‌వర్ధన్‌రెడ్డి, ఇన్‌చార్జీ ఏవనో నవీన, రైతులు, రైతుభరోసా కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాలు విద్యానిలయాలు - గ్రంథాలయఅధికారిణి మద్దమ్మ



**పగిద్యాల, జూన్ 5,ప్రభాతవార్త :** గ్రంథాలయాలు విద్యానిలయాలనీ గ్రంథాలయ అధికారిణి కె.మద్దమ్మ అన్నారు. స్థానిక గ్రంథాలయంలో సోమవారం వేసవి విజ్ఞాన శిబిరం నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ మాట్లాడుతూ గ్రంథాలయంలో ఖరీదైన పుస్తకాలు, మత గ్రంథాలు, కథల పుస్తకాలు, పోటీపరీక్షలకు సంబంధించిన పుస్తకాలు, అందుబాటులో ఉన్నాయనీ, వీటిని విద్యార్థులు ఉపయోగించుకోవాలనీ గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ అన్నారు. విద్యార్థులకు ప్రాథమిక గణిత విజ్ఞానం గురించి ఎం.నాగరాజు వివరించారు. బి.శివాణి, ఊహలత విద్యార్థినీలు కలర్ పుష్పాలతో మంచి డిజైన్ తయారు చేశారు. క్యారమ్స్, చెస్, క్రికెట్ అటలు అడించారు. 15 విద్యార్థులకు ఒక్కొక్కరికి లాగ్‌నోట్ బుక్ , ఒక పెన్ను, అదేవిధంగా మిల్క్‌డైరీ చాక్‌లెట్‌లు గ్రంథాలయ అధికారిణి మద్దమ్మ అందజేశారు.

## ఆదోని ఆర్టీవోగా నాగేంద్ర బాధ్యతలు



**ఆదోనిటౌన్, జూన్05, ప్రభాతవార్త ;** ఆదోని ఆర్టీఓగా నాగేంద్ర సోమవారం బాధ్యతలు చేపట్టారు. ప్రస్తుతం ఆర్టీఓగా ఉన్న శివారెడ్డి గత నెలలోనే నంద్యాలకు బదిలీ అయ్యారు. దీంతో సోమవారం నాగేంద్ర ఆర్టీఓగా బాధ్యతలు చేపట్టారు. ఆయన గుంటూరులో ఆర్టీఓగా పనిచేస్తూ ఆదోనికి బదిలీపై వచ్చారు. కడపలో ఏఓగా ఉంటూ 2021లో పదోన్నతి పొంది గుంటూరులో ఆర్టీఓగా పనిచేశారు. ఈ సందర్భంగా నూతన ఆర్టీఓ నాగేంద్ర మాట్లాడుతూ పాఠశాల యాజమాన్యం బస్సులను పాఠశాలలు ప్రారంభమయ్యేలోపు ఎఫ్‌సీ చేయించుకోవాలని సూచించారు. ఎఫ్‌సీ చేయించుకోకుండా బస్సులు రోడ్డుపై తిరిగితే కఠిన చర్యలు తప్పవన్నారు. ఆర్టీఓ కార్యాలయానికి స్థలం మంజూరయ్యిందని, త్వరలో ప్రభుత్వ నిధులతో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకుంటామని చెప్పారు. ముందుగా ఆర్టీఓకు బొకేను అందజేసి ఎంవీఐ సిసిరాదీప్తి స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది అజామ్ ఉన్నారు.

## నూతన ఎంపిడివో మహమ్మద్ దౌలా



**చాగలమర్రి,జూన్5,ప్రభాతవార్త:** చాగలమ ర్రి మండల నూతన ఎంపిడివోగా మహమ్మద్ దౌలా సోమవారం బాధ్యతలు చేపట్టారు.ఆయన కోవెలకుంట్ల ఎంపిడివోగా విధులు నిర్వహిస్తు జిల్లా పరిషత్ ఉన్నతాధికారులు చేపట్టిన సాధారణ బదిలీల్లో భాగంగా చాగలమర్రి ఎంపిడివోగా బదిలీ పై వచ్చినట్లు ఆయన విలేకరులకు తెలిపారు.ఇక్కడ ఇన్‌ఛార్జ్ ఎంపిడివోగా పనిచేస్తున్న రుద్రవరం ఈవోపీఆర్డీ భాగ్యలక్ష్మి పదోన్నతి పై వైఎస్సార్ కడప జిల్లాకు ఎంపిడివోగా బదిలీ అయ్యారు.అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రజలకు ఎల్లవేళలా అందుబాటులో ఉండి తమ సేవలు అందిస్తూ మండల అభివృద్ధికి అందరి సహకారంతో ముందుకు తీసుకువెళ్తామన్నారు.ప్రభుత్వ సంక్షేమ పథకాలన్ని అర్హులకు అందేలా కృషి చేస్తామన్నారు.

## వాహనం మోటర్‌సైకిల్ డీ - తీవ్రగాయలకు గురైన వ్యక్తి



**పగిద్యాల, జూన్ 5, ప్రభాతవార్త :** తెలంగాణ రాష్ట్రం గద్వాల జిల్లా అల్లపూర్ మండలం సుల్తానా పురంకు చెందిన రాఘవేంద్ర మోటర్‌సైకిల్‌పై సోమవారం బయలు దేరారు. నందికొట్కూరు నుండి పగిద్యాల మండలం పాలమర్రికి బందువుల ఇంటికి వస్తుండగా బాదనమ్మ బావి వద్ద పగిద్యాల నుండి నందికొట్కూరు వెళ్తున్న గుర్తుతెలియని వాహనం డీ కొంది. ఈ సంఘటనలో రాఘవేంద్ర తీవ్రగాయలకు గురయ్యారు.వాహనం డీకొంది ఎవరు గుర్తించలేకపోయారు. రోడ్డుపై వెళ్తున్న వాహన దారులు పలువురు గుర్తించి 108వాహనంకు సమాచారం అందించారు. సకాలంలో 108 వాహనం రావడంతో తీవ్రగాయలకు గురైన రాఘవేంద్రను చికిత్సనిమిత్తం అసుపత్రికి తరలించారు.

## అనారోగ్యంతో గ్రామ సేవకుడు మృతి



**చెట్నహళ్ళి(మంత్రాలయం), జూన్ 5,ప్రభాతవార్త:** మండల పరిధిలోని చెట్నహళ్ళి గ్రామానికి చెందిన గ్రామ సేవకుడు తలారి నాగేంద్రప్ప(75) సోమవారం అనా రోగ్యంతో మృతి చెందాడు.గత కొన్ని సంవత్సరాలుగా అనారోగ్యంతో బాధపడుతున్న నాగేంద్రప్ప అనారోగ్యం నుండి కోలుకోలేక మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.సమాచారం తెలుసుకున్న మండలంలోని ఆయా గ్రామ సేవకులు,మండల రెవిన్యూ సిబ్బంది తహశిల్దార్ చంద్రశేఖర్ ఆదేశాల మేరకు అంత్యక్రియల నిమిత్తం రూ.10,000 నగదును కుటుంబ సభ్యులకు అందజేశారు.ప్రభుత్వం తరుపున గ్రామ సేవకుని కుటుంబాన్ని ఆదుకుంటామని రెవిన్యూ సిబ్బంది తెలిపారు. ఆర్ఐ ఆనందు,విఆర్ఓలు రాజు,భీమన్నగౌడు,అనిల్ తదితరులు పాల్గొన్నారు.

## ఉపాధిహమీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలి - సిపిఐ



**వెల్దుర్తి, జూన్5,ప్రభాతవార్త :** మహాత్మగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హమీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి టి.క్రిష్ణ అన్నారు.ఏపి రైతు సంఘం పిలుపుమేరకు మండల వ్యవసాయాధికారి కార్యాలయం వద్ద సోమవారం రైతుసంఘం నాయకులు మాధవక్రిష్ణ, నాయకులతో కలిసి ఆయన ధర్నా నిర్వహించారు.అనంతరం ఏఓ అక్బర్‌బాషకు వారు వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా క్రిష్ణ రైతుసంఘం నాయకులతో మాట్లాడుతూ రైతులకు వ్యవసాయ పెట్టుబడికి ఎకరాకు రూ.15వేల రుపాయలు ఒకేసారి ఇవ్వాలని,గరిష్టంగా 5 ఎకరాలకు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.90 శాతం సబ్సిడిపై అన్ని రకాల విత్తనాలు ఇవ్వాలన్నారు.కౌలురైతుల సమస్యలు పరిష్కరించాలన్నారు.నకిలీవిత్తనాలు అమ్మేవారిని పట్టుకొని చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు డి.రాజు,వ్యవసాయకార్మిక సంఘం నాయకులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించాలి.... మొక్కలను పెంచాలి

### - ఘనంగా ప్రపంచ పర్యావరణ దినోత్సవం



**గడివేముల, జూన్05, ప్రభాతవార్త ;** ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని గడివేముల మండలంలోని బిలకలగూడూరు గ్రామ సమీపంలోని జిందాల్ సిమెంట్ పరిశ్రమలో యూనిట్ హెడ్ నవనీత్ చౌహాన్ ఆధ్వర్యంలో సోమవారంనాడు కార్మికులకు, ఉద్యోగులకు పర్యావరణంపై అవగాహన సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో యూనిట్ హెడ్ నవనీత్‌చౌహాన్ మాట్లాడుతూ పరిశ్రమలో మనమందరం కలిసిగట్టుగా మొక్కలు పెంచే కార్యక్రమాన్ని మరింత ఉధృతం చేయాలని, మన పరిశ్రమ చుట్టూ ఉన్న గ్రామాల్లోని వారితో కూడా చర్చించి మొక్కలను పెంచేలా వారికి అవగాహన కల్పించాలన్నారు. చుట్టుపక్కల గ్రామాల్లో కూడా ప్లాస్టిక్ వాడకాన్ని నిరోధించాలని, గ్రామాల్లోని ప్రజలకు ప్లాస్టిక్‌పై అవగాహన కల్పించాలని వేస్ట్‌గా ఉన్న ప్లాస్టిక్‌ను కంపెనీ వారికి సమర్పించాలని తెలియజేశారు. పరిశ్రమలో పనిచేస్తున్న ఉద్యోగులకు, కార్మికులకు ప్లాస్టిక్ వాడకంపై నాటిక ద్వారా అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా జేఎస్‌డబ్ల్యూ సిమెంట్ పరిశ్రమలో 300 మొక్కలను నాటారు. ఈ కార్యక్రమంలో యూనిట్ హెడ్ నవనీత్‌చౌహాన్, ప్లాంట్ ఇన్‌చార్జి సంజయ్‌శర్మ, ఎన్విరాన్‌మెంట్ హెడ్ నరసింహారెడ్డి, యూనిట్ హెడ్స్ మరియు ఉద్యోగులు, కార్మికులు పాల్గొన్నారు. అలాగే బిలకల గూడూరు వద్ద గల బాలాజీ టెంపుల్ రహదారి సమీపంలో జేఎస్‌డబ్ల్యూ ఆధ్వర్యంలో సొసైటీ చైర్మన్ చంద్రశేఖర్‌రెడ్డి, పంచాయతీ కార్యదర్శి బాలకృష్ణ, జిందాల్ సీఎస్ఆర్‌టీం సభ్యుల ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.

## పండ్లతోటల కొరకు ధరఖాస్తులు చేసుకొండి



**ఉయ్యాలవాడ, జూన్ 5, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన ఉయ్యాలవాడలోని ఎంపిడిఓ కార్యాలయంలో సోమవారం ఉయ్యాలవాడ సర్పంచ్ మేకల ఓబులేసు అధ్వర్యంలో ఏపీఓ రవిప్రకాష్ సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలోని చిన్న సన్నకారు రైతులు సీతాఫలం, నిమ్మ, సపోట, మునగ, కొబ్బరి, జామ, నేరేడు, డ్రాగన్‌ఫ్రుడ్, మల్లెపూలు, రోజా పూలు లాంటి పూల తోటలు, పండ్ల తోటల కొరకు మొక్కలు ఇవ్వడం జరుగుతుందని ఈ సమావేశంలో తెలియజేశారు. రైతులు ఫిల్డ్ అసిస్టెంట్‌కు, పంచాయితీ సెక్రెటరీ జయారిమిరెడ్డికి గానీ మండల ఉపాధి హామి కార్యాలయంలో గానీ ధరఖాస్తులు ఇవ్వాల్సిందిగా హార్టికల్చర్ అసిస్టెంట్‌లు, సచివాలయ సిబ్బందికి, వాలంటీర్లకు తెలియజేశారు. రెండు రోజుల్లో ధరఖాస్తులు చేసుకోవాలన్నారు.

## వేలం పాటల్లో అధిక ఆదాయం



**శిరివెళ్ల, జూన్ 5, ప్రభాతవార్త:** మండల పరిధిలోని గుండంపాడు గ్రామంలో వెలసిన శ్రీవేణుగోపాలస్వామి దేవస్థానం భూముల బహిరంగ కౌలు వేలం పాటలు నిర్వహించగా రూ.2.60 లక్షలు ఆదాయం వచ్చినట్లు ఆలయ చైర్మన్ శివరామిరెడ్డి తెలిపారు. ఈసందర్భంగా పర్యవేక్షణ అధికారి నరసయ్య అధ్యక్షతన కార్యనిర్వాహణ అధికారి వేణునాథరెడ్డి సోమవారం వేణుగోపాలస్వామి భూముల కౌలు వేలం నిర్వహించగా గత సంవత్సరం కంటే ఈసంవత్సరం రూ.2.60 లక్షలు ఆదాయం జరిగిందన్నారు. ఈకార్యక్రమంలో గ్రామ సర్పంచ్ మౌనిక, ఎంపిటిసి శ్రీనివాసరెడ్డి, ఆలయ చైర్మన్ రామాంజనేయరెడ్డి, ఆలయ అధికారులు సిబ్బంది పాల్గొన్నారు.

## పర్యావరణ వ్యవస్థ పునరుద్దరణలో అందరు భాగస్వామ్యం కావాలి



**కర్నూలు విద్య, జూన్ 5, ప్రభాతవార్త:** పర్యావరణ వ్యవస్థ పునరుద్దరణలో అందరు భాగస్వామ్యం కావాలని డా.అబ్దుల్ హాల్ ఉర్దూ యూనివర్శిటి రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బాయినేని శ్రీనివాసులు అన్నారు. సోమవారం నగరంలోని డా.అబ్దుల్ హాక్ ఉర్దూ యూనివర్శిటిలో ఎన్ఎస్ఎస్ యూనిట్ అధ్వర్యంలో ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈమేరక రిజిస్ట్రార్ బాయినేని శ్రీనివాసులు యూనివర్శిటి ప్రాంగణంలో మొక్కలు నాటారు. ఈసందర్భంగా ప్రొఫెసర్ మాట్లాడుతూ రోజు రోజు ప్రపంచ వ్యాప్తంగా కాలుష్యం పెరిగిపోతుందని దాని నియంత్రణలో మనం దృష్టి సారించడం లేదని తద్వారా విషవాయులు పెరిగి అనేక రోగాల బారీనపడుతున్నామని దీని నియంత్రణకు ప్రతి ఒక్కరు తమ విధిగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. అలాగే మనం వాడే ప్లాస్టిక్ ఇతర వ్యర్థాలను రీసైకిల్ చేయడం వల్ల కాలుష్యం కాస్త నియంత్రించవచ్చున్నారు. ఈకార్యక్రమంలో ఇంచార్జీ ప్రిన్సిపాల డా.జెఎండి షఫీ, యూనివర్శిటి ఎన్ఎస్ఎస్ కో-ఆర్డినేటర్ డా.వెంకటప్ప, సిబ్బంది, ఎన్ఎస్ఎస్ వాలంటీర్లు పాల్గొన్నారు.

## ప్రజలకు మెరుగైన సేవలకు కృషిచేస్తాం -నాగిని రవి సింగారెడ్డి



**నంద్యాల క్రైం, జూన్ 5, ప్రభాతవార్త:** వార్డు ప్రజలకు మెరుగైన సేవలకు తన వంతు కృషిచేస్తానని ఎమ్మెల్యే సతీమణి నాగిని రవిసింగారెడ్డి పేర్కొన్నారు. సోమవారం 36వార్డులో రూ.36 లక్షలతో నాగిని రవిసింగారెడ్డి, మున్సిపల్ వైస్ చైర్మన్ పాంషావలి, మున్సిపల్ కమిషనరు రవిచంద్రారెడ్డి, వైసీపీ కౌన్సిలర్ మనోరంజనీతో కలిసి ఆమె సిసి డ్రైనేజీ, కల్వర్టు ప్రారంభించారు. ఈసందర్భంగా నాగిని సింగారెడ్డి మాట్లాడుతూ రూ.36 లక్షల వ్యవయంతో సిసి డ్రైనేజి, కల్వర్టు ప్రారంభించడం సంతోషంగా ఉందని తెలిపారు. వార్డులోని సమస్యలను గుర్తించి వాటిని తక్షణ పరిష్కారానికి కృషిచేస్తామని ఆమె అన్నారు. అభివృద్ధి పనులకు నిధులు మంజూరు చేసిన ఎమ్మెల్యేకు వార్డు తరుపున ధన్యవాదాలు తెలిపారు. సచివాలయం ద్వాని అన్ని పురసేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో కో-అప్సన్‌సభ్యురాలు శోభారాణి, వైసీపీ నాయకులు ప్రకాష్‌రెడ్డి, శిల్పా మహిళా సహకార్ బ్యాంకు డైరెక్టరు పూర్ణిమా, మున్సిపల్ అసిస్టెంటు కమిషనరు వెంకటదాసు, హెల్త్ ఆఫీసర్ డా.అంకిరెడ్డి, మున్సిపల్ ఇంజనీర్లు, సచివాలయ ఉద్యోగులు జయప్రకాష్, హరినాథ్‌రెడ్డి, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## ఫ్యాప్టో ఉద్యమాన్ని జయప్రదం చేయాలి

**కర్నూలు విద్య, జూన్ 5, ప్రభాతవార్త:** విద్యా, ఉద్యోగ, ఉపాధ్యాయ రంగంలో ఉన్న సమస్యలపై రాష్ట్ర ఫ్యాప్టో కమిటీ పిలుపు మేరకు 6 దశల ఉద్యమాన్ని ఉపాధ్యాయులు, ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని రాష్ట్ర ఫ్యాప్టో కో-చైర్మన్ అప్టా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కాకి ప్రకాష్‌రావు ఫ్యాప్టో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర అధ్యక్షులు ఓంకార్ యాదవ్‌లు మాట్లాడుతూ జూన్ 5 నుంచి సెప్టెంబర్ 1 వరకు ఉద్యమ కార్యచరణ ఉంటుందన్నారు. తదనంతరం స్పందన కార్యక్రమంలో కర్నూలు జేసి ఎన్ మౌర్యాకు విద్యా, ఉపాధ్యాయ సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. ఈకార్యక్రమంలో జిల్లా అర్థిక కార్యదర్శి సేవాలాల్ నాయక్, ఎస్టీయు జిల్లా ప్రధాన కార్యదర్శి టికె జనార్థన్, ఏపిటిఎఫ్ 257 జిల్లా అధ్యక్షులు రంగన్న, యూటిఎఫ్ జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్లప్ప, జయరాజు, ఎస్టీయు ముదసీర అహమ్మద్ జి నాగరాజు, డిటిఎఫ్ గోపాల్, తాజుద్దీన్, జిల్లా చైర్మన్ ఎస్ గోకారి, జిల్లా సెక్రెటరీ జి తిమ్మప్ప ఎస్టీయు సలాం ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## నకిలీ విత్తనాలతో రైతు చిత్తు



**తుగ్గలి,జూన్ 5,ప్రభాతవార్త :** నకిలీ విత్తనాలతో రైతులు చిత్తయిపోతున్నారని దీంతో నకిలీ విత్తనాలను అరికట్టాలని సిపిఐ మండల కార్యదర్శి సుల్తాన్,కార్యవర్గ సభ్యుడు రోల్లపాడు వెంకటేష్‌లు అన్నారు. సోమవారం మండల కేంద్రమైన తుగ్గలిలోని వ్యవసాయ విస్తీర్ణ కార్యాలయం నందు సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులతో కలిసి పెద్దఎత్తున ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఖరీఫ్ సీజన్ ప్రారంభమైందని రైతులు విత్తనాలు విత్తుకునేందుకు తమ పొలాలను సిద్దం చేసుకున్నారన్నారు. అయితే రాష్ట్ర ప్రభుత్వం రైతులకు సబ్సీడీ విత్తనాలు,ఎరువులు సక్రమంగా అందించాలన్నారు. గత ఏడాది వ్యాపారస్తులు అమ్మిన నకిలీ విత్తనాలు కొని పంట దిగుబడి రాక తీవ్రంగా నష్టపోయారన్నారు. దీంతో ఈ ఏడాదైనా అధికారులు నకిలీ విత్తనాల విక్రయదారుల దుకాణాలపై దాడులు చేసి క్రిమినల్ కేసు నమోదు చేయాలని డిమాండ్ చేశారు. అనంతరం ఏఓ పవన్‌కుమార్‌కు వినతిని అందచేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు సాంబయ్య,ఉపాధ్యక్షులు చదువుల కాశీ విశ్వనాథ్,నాగరాజు,మద్దిలేటి,రామిరెడ్డిలతో పాటు మరింతమంది రైతులు తదితరులు పాల్గొన్నారు.

## ఆస్పరి ఎంపిడిఓగా రాణెమ్మ



**ఆస్పరి,జూన్ 5,ప్రభాతవార్త :** ఆస్పరి ఎంపిడిఓగా ఎం రాణెమ్మ సోమవారం భాద్యతలు చేపట్టారు. ఆస్పర మండల ఇంచార్జ్ ఎంపిడిఓగా రాధ పనిచేశారని ఆమె స్థానంలో మెడికల్ లీవ్‌లో ఉన్న రాణెమ్మ భాధ్యతలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె విలేకర్లతో మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాల్లో తిరిగి డ్రైనేజీ సమస్య, ఉపాధి హామీ,జగనన్న గృహాలను పరిశీలిస్తామన్నారు. గ్రామాల్లో ఏవైన సమస్యలుంటే తన దృష్టికి తీసుకురావాలని తెలిపారు.

## ఆలయ అభివృద్ధికి సహకరిస్తా

### -ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి



**శిరివెళ్ల, జూన్ 5, ప్రభాతవార్త:** సర్వలక్ష్మీ నరసింహ స్వామి ఆలయ అభివృద్ధికి కృషిచేస్తానని ఎంపీ పోచా బ్రహ్మానందరెడ్డి అన్నారు. నంద్యాల-ఒంగోలు రహదారిలో వెలసిన శ్రీ సర్వనరసింహస్వామి ఆలయం నందు స్వామి వారిని సోమవారం దర్శించుకున్నారు. ఈసందర్భంగా ఆలయ చైర్మన్ రేవనూరు రామాంజనేయరెడ్డి స్వాగతం పలికారు. ఆలయ పూజారులు వేదమంత్రాలు చదువుతూ ఆలయవద్దకు తీసుకువచ్చారు. ఆలయం అంతా పర్యవేక్షించారు. స్వామివారిని దర్శించుకొని అనంతరం ఆలయ చైర్మన్ పూలమాలలు శాలువలతో సత్కరించారు. ఈసందర్భంగా పోచా బ్రహ్మానందరెడ్డి మాట్లాడుతూ ఆలయ అభివృద్ధికి మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి, ఎమ్మెల్యే గంగుల బిజేంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లి చర్చించి ఆలయ అభివృద్ధికి ఎల్లవేళల కృషిచేస్తానని తెలిపారు. ఈకార్యక్రమంలో నాగిరెడ్డి, శివరామిరెడ్డి, పూజారి రంగనాయకులు, డా. విజయ్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజా సమస్యల పరిష్కారాలపై నిర్లక్ష్యం చూపొద్దు

### :- ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్



**ఆదోని రూరల్, జూన్ 5, ప్రభాతవార్త :** ప్రజా సమస్యలపై నిర్లక్ష్యం చూపకుండ ప్రజలకు వ్యవస్థ మీద నమ్మకం కలిగేలా అధికారులు స్పందన అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలని ఆదోని సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ అన్నారు. సోమవారం స్థానిక సబ్ కలెక్టర్ కార్యాలయం నందు స్పందనలో పాల్గొని డివిజన్‌లోని ఆయా మండలాల నుంచి వచ్చిన ప్రజల నుండి వచ్చిన అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా సబ్ కలెక్టర్ అభిషేక్ కుమార్ మాట్లాడుతూ గ్రామస్థాయిలో పూర్తయ్యే సమస్యలు డివిజన్ స్థాయి వరకు వస్తున్నాయన్నారు. ప్రజా సమస్యల పరిష్కారాలపై నిర్లక్ష్యం చూపొద్దన్నారు. మండలంలోని ఆయా శాఖల అధికారులకు సంబంధించిన సమస్యలను తెలియజేస్తూ వారంలోపు పరిష్కరించే విధంగా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లో బియాండ్ ఎస్ఎల్ఏలోకి వెళ్లకుండ స్పందన అర్జీలను నాణ్యతగా పరిష్కరించాలన్నారు. అనంతరం ఆయా మండలాల నుండి వచ్చిన భాదితులు తమ సమస్యలను అర్జీల రూపంలో అందచేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ సహాయకులు రామయ్య, డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్ వేణు సూర్య, డిప్యూటీ డిఎంహెచ్ఓ సత్యవతి, ఆర్‌టిసి డిపో మేనేజర్ రఫీ, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ చేతన్ ప్రియ, బిసి వెల్ఫేర్ లక్ష్మి నారాయణ, ఎస్‌సి వెల్ఫేర్ సుధాకర్, మున్సిపల్ మేనేజర్ విజయభాస్కర్‌రెడ్డి, ఏఓ గిరీష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి మ్యానిఫెస్టోతో వైసిపికి గుబులు మొదలైంది..బివి



**ఎమ్మిగనూరు క్రైం, జూన్ 05 ప్రభాతవార్త:** ఇటీవల మహానాడు వేదికగా జాతీయ టిడిపి అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన టిడిపి మ్యానిఫెస్టో చూసి వైసిపి పార్టీకి గుబులు మొదలైందని మాజీ శాసన సభ్యులు, రాష్ట్ర టిడిపి ఉపాధ్యక్షులు బివి. జయనాగేశ్వర రెడ్డి ఆరోపించారు. సోమవారం స్థానిక స్వగృహం నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి మ్యానిఫెస్టో చూసి ప్రజలు హర్షం వ్యక్తం చేస్తుంటే అది చూసి జీర్ణించుకోలేక అధికార పార్టీ నాయకుల తీరుపై, వారు రైతులపై వలకపోస్తున్న కపట ప్రేమపై తీవ్రంగా విమర్శించడం జరిగింది. వచ్చే ఎన్నికల్లో టిడిపి అధికారంలోకి రావడం పక్కా అని తెలియచేశారు. టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## టిడిపి కార్యకర్త కూతురు వివాహానికి ఆర్థికసాయం

### – మాజీ ఎమ్మెల్యే బుడ్డా రాజశేఖర్‌రెడ్డి



**బండిఆత్మకూరు, జూన్ 5, ప్రభాతవార్త:** మహనంది గ్రామంలో టిడిపి కార్యకర్త కీ.శే. సాకే నరసింహులు కూతురు సాకే కావ్య వివాహం ఈనెల 8వ తేదిన ఓంకారంలో జరుగుతున్న విషయం వాల్మీకి వెంకట శివుడు ద్వారా తెలుసుకొని సాకే నరసింహులు కుమారుడు సాకే తేజను బండిఆత్మకూరు పార్టీ కార్యాలయానికి పిలుపించుకొని పెళ్లి ఖర్చులకు రూ.20 వేలు ఆర్థికసాయాన్ని శ్రీశైలం నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే బుడ్డా అందజేశారు. సాగే నరసింహులు గతంలో మహానంది దేవస్థానంలో అవుట్‌సోర్సింగ్ ఉద్యోగిగా ఉండేవారు. ఆయన టిడిపి కార్యకర్త అయినందున వైసీపీ ప్రభుత్వం వచ్చాక అతన్ని విధుల నుంచి తొలగించారు. ఆ బాధతో 2021లో మరణించారని తెలిపారు. వీరి కుటుంబానికి అండగా ఉంటానని ఆయన హామి ఇచ్చారు. సాకే తేజకు చదువు పూర్తి అయిన తరువాత మహానంది దేవస్థానంలో ఉద్యోగం ఇప్పిస్తామన్నారు. శ్రీశైలం నియోజకవర్గవాల్మీకి సాధికారిత కన్వీనర్ భూపని సురేష్, పరమటూరు శేఖర్, కడమలకాల్వ మల్లిఖార్జునలు పాల్గొన్నారు.

# అర్హులందరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు : ఎమ్మెల్యే శ్రీదేవి



**పత్తికొండ, జూన్5, ప్రభాతవార్త:** వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని పత్తికొండ ఎమ్మెల్యే శ్రీదేవి అన్నారు. సోమవారం పత్తికొండ పట్టణంలోని సచివాలయం-2 పరిధిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని ఎమ్మెల్యే నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీదేవి మాట్లాడుతూ వైసీపీ ప్రభుత్వంలో ప్రతి ఇంటిలో అర్హులైన ప్రతిఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందుతున్నాయని ఆమె తెలియజేశారు. ఈ ప్రభుత్వంలో అందుతున్న సంక్షేమ పథకాలు గత ప్రభుత్వాలు ఏవి అందించలేకపోయాయని ఆమె పేర్కొన్నారు. వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ముఖ్యమంత్రిగా పదవి బాధ్యతలు చేపట్టిన తరువాత ప్రజలకు ఏదో ఒక రకంగా పథకాలు అందిస్తూ ప్రజల మన్ననలను పొందుతున్నారని ఆమె తెలిపారు. గడప గడపకు మన ప్రభుత్వం భాగంగా బ్రహ్మయ్య స్వామి కాలనీ, చాకలి వీధుల్లో డ్రైనేజీ సమస్య, విద్యుత్ సమస్యలను ఆయా కాలనీ ప్రజలు ఎమ్మెల్యే దృష్టికి తీసుకువెళ్లారు. సీసీ రోడ్లు మాత్రం వేశారుగాని డ్రైనేజీ కాలువలు ఏర్పాటు చేయలేదని దీంతో నీళ్ల ఎక్కడికి వెళ్లలేని పరిస్థితి ఏర్పడిందన్నారు. చాకలి వీధిలో విద్యుత్ తీగలు తక్కువ ఎత్తులో ఉన్నాయని వీటిని పైకి ఏర్పాటు చేయాలని ఎమ్మెల్యే దృష్టికి ఆ కాలనీ ప్రజలు తీసుకువెళ్లారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నారాయణదాస్, మాజీ ఎంపిపి నాగరత్నమ్మ, ఎంపిటిసి నీలకంఠ, హోసూరు ఎంపిటిసి-2 నెట్టేకల్, పల్లె ప్రతాప్‌రెడ్డి, మండల కన్వీనర్ కారం నాగరాజు, రామచంద్ర, వైసీపీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## గోనెగండ్లలో వృషభాలతో నాగేలి దున్నతున్న- మాజీ ఎమ్మెల్యే బీవీ



**గోనెగండ్ల జూన్ 5 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని ఏరువాక పౌర్ణమి కార్యక్రమంలో ఎమ్మిగనూరు నియోజకవర్గ మాజీ ఎమ్మెల్యే, టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు డా. బీవీ జయనాగేశ్వరెడ్డి సోమవారం పాల్గొన్నారు. గోనెగండ్ల గ్రామ సమీపంలో పొలంలోని వృషభాలతో నాగేలి తున్నారు. ఈ సందర్భంగా బీవీ మాట్లాడుతూ ఏరువాక పౌర్ణమి రైతులకు అతి పెద్ద పండుగ, భూమిని, పశువులను, వ్యవసాయ పనిముట్లను పూజించే పండుగా అని అన్నారు. చంద్రన్న పాలనలో వ్యవసాయాన్ని పండుగ చేసి లాభసాటి చేయగా, ఈ నాలుగేళ్ల జగన్‌రెడ్డి పాలనలో అన్నదాతలు అప్పుల పాలయ్యారని అన్నారు. వ్యవసాయాన్ని దండగా చేశాడు. పండిన పంటకు గిట్టుబాటు ధరలు లేవు, రైతు భరోసా, పంట నష్ట పరిహారం, సున్నా వడ్డీ రుణాలు, ధాన్యం కొనుగోళ్లు, రైతులకు యంత్ర పరికరాల పంపిణీలో వైఫల్యం. రైతు భరోసాను రైతు దగా చేసి, మోటర్లకు మీటర్లు పెట్టి రైతుల మెడకు ఉరితాల్లు బిగిస్తున్నారు. ధరల స్థిరీకరణ నిధి ఊసే లేదని అని తెలిపారు. ఏరువాక పౌర్ణమి సందర్భంగా ఇప్పటికైన రైతుల అవసరాలను గుర్తించి రైతుల సమస్యలను పరిష్కరించి రైతుల్ని ఆదుకోవాలని ఈ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ నజీర్‌సాహెబ్, ప్రధాన కార్యదర్శి తిరుపతయ్యనాయుడు, నూరఅహ్మద్, బేతాళ బడేసాహెబ్, సర్పంచ్ పిహైమావతి, అడ్వకేట్ చంద్రశేఖర్, శ్రీధర్‌నాయుడు, భారతం రహంతుల్లా, రామేష్‌ఆచారి, చంటి ఫకృద్దిన్, పొట్ట రామాంజినేయులు, ఉట్ల రంగస్వామి, తెలుగు యువత ఉపాధ్యక్షుడు ఐరన్‌బండ భాషా, గాజులదిన్నె సంజన్న, యస్, యన్ మాబువలి, అడ్వకేట్ వెంకటేశ్వర్లు, డా. మిన్నల్లా, రామాంజినేయులు, కృష్ణ, మునిస్వామి తదితరులు పాల్గొన్నారు.

### నేటి నుంచి హెచ్ఎంలు

## పాఠశాలల్లో ఉండాలి

### మోడల్‌స్కూల్స్ అడ్మిషన్‌కు ప్రవేశపరీక్ష



**నంద్యాల విద్య, జూన్ 5, ప్రభాతవార్త:** ప్రభుత్వం ప్రవేశపెట్టిన విద్యాసంస్కరణలో భాగంగా నాడు నేడు పాఠశాలలతో పాటు అన్ని పాఠశాలల హెచ్ఎంలు నేటి నుంచి అయా పాఠశాలల్లో విధులు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని అన్ని ఎంఇఓలకు, డిప్యూటి డిఇఓలకు అదేశాలను జిల్లా విద్యాశాఖాధికారి మర్రెడ్డి అనురాధ జారీచేశారు. ఏవరైతే పాఠశాలకు హాజరు కారో వారిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. 2023-24 విద్యాసంవత్సరానికి ఈనెల 12వ తేదిన పాఠశాలలు ప్రారంభం అవుతున్నాయి. పాఠశాలల్లో మొదటి రోజే జగనన్న గోరుమద్దు పథకం అమలు చేయడానికి చర్యలు తీసుకోవాలన్నారు. సెలవుల్లోనే ఇండెంట్ ప్రకారం డిలర్‌షాపు నుంచి బియ్యం, రాగిపిండి, బెల్లం తీసుకోవాలి. స్టీల్ గ్లాస్‌లను రాగిజావ కోసం ప్రభుత్వం పంపిన వాటిని జాగ్రత్త పరచాలి, గుడ్లు, చిక్కిలు, ఐరన్, పోలిక్‌యాసిడ్ మాత్రలు సిద్దంగా ఉంచుకోవాలన్నారు. బాలికలకు శానిటరీ న్యాపిక్‌లు పంపిణి చేయాలని అదేశించారు. గుడ్లు, మరియు చిక్కిలు ఇతర సామాగ్రి స్వీకరించడానికి హెచ్ఎంలు అందుబాటులో ఉండాలని సూచించారు. 12న జగనన్న గోరుముద్ద పథకం అమలు చేయకపోతే సంబంధిత ప్రధానోపాధ్యాయుడు బాధ్యత వహించాలని అతనిపై క్రమశిక్షణ చర్యలు తీసుకుంటామని ఆమె హెచ్చరించారు.

**మోడల్‌స్కూల్‌లో అడ్మిషన్‌కోసం ప్రవేశపరీక్ష:** నంద్యాల జిల్లాలో 20 ఆదర్శ పాఠశాలల్లో ఈ విద్యాసంవత్సరానికి 6వ తరగతిలో చేరడానికి ఈనెల 11న ఉదయం 10 నుంచి 12 గంటల వరకు ప్రవేశ పరీక్ష నిర్వహించబడుతుందని డిఇఓ అనురాధ తెలిపారు. 19 ఆదర్శ పాఠశాలల్లోను నంద్యాల్లోని ఆర్టీసి బస్టాండ్ పక్కనున్న బాలికోన్నత పాఠశాలలో ఈ పరీక్ష నిర్వహించబడుతుంది. జిల్లా 2546 మంది ధరఖాస్తు చేసుకున్నారు. వీరి పరీక్షకు హాల్‌టిక్కెట్స్‌తో హాజరుకావాలి.

**పదవతరగతి పరీక్షల్లో 453 మంది విద్యార్థులు గైర్హాజరు:** పదవతరగతి పరీక్షలు జిల్లా వ్యాప్తంగా 47 పరీక్షకేంద్రాల్లో ఇంగ్లీషు పరీక్ష సజావుగా నిర్వహించామని జిల్లా విద్యాశాఖాధికారి అనురాధ తెలిపారు. 1035 మంది విద్యార్థులు ధరఖాస్తు చేసుకోగా 582 మంది పరీక్షకు హాజరయ్యారు. 56.32 శాతం పరీక్షలు రాశారు. 453 మంది విద్యార్థులు గైర్హాజరయ్యారు. జిల్లావ్యాప్తంగా మూడు ఫ్లయింగ్‌స్క్వాడ్‌లు 15 పరీక్ష కేంద్రాలను తనిఖీ చేశారు.

## రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ కుటుంబానికి చేయూత



### పోలీసులు స్పందించి ఆదుకోవడం అభినందనీయం జిల్లా ఎస్పీ...

**కర్నూలు క్రైమ్, జూన్, 05, ప్రభాతవార్త :** జిల్లా పోలీసు శాఖలో 2011 బ్యాచ్‌కు చెందిన కానిస్టేబుల్ ఎస్ అన్సర్ భాషా కర్నూలు ఒకటవ పట్టణ పోలీసు స్టేషన్ లో ఉంటూ డిప్యూటేషన్ పై కర్నూలు జిల్లా సరిహద్దు పంచాలింగాల ఎస్ఈబి చెక్ పోస్టులో విధులు నిర్వహిస్తూ మే 11 వ తేది రాత్రి రోడ్డు ప్రమాదం=లో మృతి చెందారు. ఈ సందర్భంగా సోమవారం కానిస్టేబుల్ కుటుంబాన్ని ఆదుకునేందుకు కర్నూలు ఒకటవ పట్టణ పోలీసులు తమ వంతు సహాయంగా సేకరించిన మొత్తం రూ. 1లక్ష 53 వేల నగదును జిల్లా పోలీసు కార్యాలంలో జిల్లా ఎస్పీ జి. కృష్ణ కాంత్ చేతుల మీదుగా ఎస్. అన్సర్ భాషా తం డ్రి ఖాసీం వతికి అందజేశారు. ఈ కార్యక్రమంలో కర్నూలు పట్టణ డిఎస్పీ కె విజయశేఖర్ కర్నూలు ఒకటవ పట్టణ సిఐ తిమ్మారెడ్డి ఎఎస్సై నరసింహులు హెడ్ కానిస్టేబుల్ సత్తార్ కానిస్టేబుల్ మల్లికార్జున భాషా జమీర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యుత్ షాక్‌తో మృతిచెందితే.. యాక్సిడెంట్‌గా..మార్చిన అధికారులు..!

### - ఇటుకల బట్టి యజమానికి వత్తాసు పలుకుతున్న అధికారులు



**పత్తికొండ, జూన్ 5, ప్రభాతవార్త :** పట్టణంలోని ఇటుకల బట్టి పని చేస్తున్న కార్మికురాలు బోయ శివమ్మ(31) అనే మహిళ విద్యుత్ షాక్ కొట్టి మృతిచెందితే అధికారులు యాక్సిడెంట్‌గా కేసు మార్చారని బంధువులు, ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. బంధువులు, స్థానికులు, ప్రజలు తెలిపిన వివరాల మేరకు ఇలా వున్నాయి. శివమ్మ రోజు మాదిరిగానే సోమవారం సిమెంటు ఇటుకల బట్టిలో పనిచేసేందుకు బట్టికి వెళ్లింది. ఇటుకల బట్టి యజమాని విద్యుత్ అధికారులకు తెలియకుండ మెయిన్ వైర్ల ద్వారా అర్త్ ఏర్పాటు చేసుకున్నాడు. ఇటుకల బట్టి యాజమాని కరెంటును ఆదా చేసుకోవడం కోసం ఎలాంటి సేఫ్టీ లేకుండ అర్త్ ఏర్పాటు చేసుకోవడం జరిగింది. అయితే శివమ్మ మిషన్ ఆన్ చేసేందుకు వెళ్లి విద్యుత్ షాక్‌కు గురై అక్కడికక్కడే మృతిచెందింది. అయితే ఇటుకల బట్టి యజమాని, అధికారులు కలిసి విద్యుత్ షాక్‌తో మృతిచెందితే యాక్సిడెంట్ కేసుగా 174సెక్షన్ నమోదు చేశారు. గతంలో కూడా విద్యుత్ అధికారులకు, యజమానికి మధ్య వాగ్వివాదం జరిగింది. గతంలో కూడా ఇదే ఇటుకల బట్టిలో విద్యుత్ ప్రమాదం జరిగిందని పలువురు తెలిపారు. యజమాని, విద్యుత్ అధికారుల నిర్లక్ష్యం కారణంగా నిండు ప్రాణం బలైందని ప్రజలు, స్థానికులు, బంధువులు ఆరోపిస్తున్నారు. ఇప్పటికైనా అక్రమ విద్యుత్ వాడుతున్న ఇటుకల బట్టి యజమానిపై చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు. మృతురాలు శివమ్మకు ఇద్దరు సతానం ఉన్నారు. మృతురాలి కుటుంబాన్ని ఆదుకోవాలని బంధువులు కోరారు.

## పాఠకులు, ప్రజల హృదయాల్లో చోటును సంపాదించుకున్న పత్రిక "వార్త"

### - అన్యాయాన్ని సహించదు - నిజాన్ని దాచదు - అదే "వార్త" పత్రిక

### - 25 సంవత్సరాలుగా వార్తపత్రిక పాఠకున్ని - డాక్టర్ రాకేష్‌రెడ్డి



**నంద్యాల విద్య, జూన్ 5, ప్రభాతవార్త:** నేటి కంప్యూటర్ యుగంలో కూడ పాఠకులు, పత్రికలను అభిమానిస్తున్న ప త్రికల్లో "వార్త" దిన పత్రిక ప్రధానమని గత 25 సంవత్సరాలుగా వార్త దినపత్రిక పాఠకునిగా ఉన్నానని వైయస్‌ఆర్‌సీపీ ప్రముఖ నాయకుడు, మధు చిన్న పిల్లల ఆసుపత్రి నిర్వాహకులు వైద్య నిపుణులైన డా. జూపల్లె రాకేష్‌రెడ్డి పేర్కొన్నారు. సోమవారం 27వ వార్షికోత్సవ పుస్తకాన్ని డా. రాకేష్‌రెడ్డితో పాటు డా.డి మాధవి, డా. మనోహర్‌రెడ్డి, డా.పి మహమ్మద్‌లు విద్యా రిపోర్టర్ జయప్రకాష్‌లు అవిష్కరించారు. వైద్యనిపుణుల బృందంతో పట్టణంతోపాటు పల్లెసీమల ప్రజలకు గత 17 సంవత్సరాలుగా పురిటి పిల్లలు, చిన్నపిల్లల వైద్యంలో విశిష్ట సేవలు అందిస్తున్న ఆసుపత్రి అని పేర్కొన్నారు. ఈసందర్భంగా వార్త పత్రిక చిన్నాపెద్ద అనే తేడా లేకుండా ఉద్యోగస్థులు సైతం వార్త పత్రికను అభిమానిస్తున్నారని ఈ పత్రికను చదవడం మూలంగా ఎంతో జ్ఞానం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ప్రాంతాలు, రాజకీయాలు, వర్గాలు, కులమతాలకు అతీతంగా పత్రికా రంగంలో తనదైన వ్యవహారశైలీతో జర్నలిజానికి ఉన్న గౌరవాన్ని మరింత పెంపొందించేవిధంగా "వార్త" ప్రత్యేకతను సంతరించుకుంటుందని తెలిపారు. గత 30 సంవత్సరాలుగా పాఠకుల అభిమానాన్ని చాటుకుందని విభిన్నమైన వార్తలు ప్రచురించడం ఈ పత్రికకు సాధ్యమని పేర్కొన్నారు. పత్రికలకు విశ్వసనీయత అనే చాల ముఖ్యమని వాటిని వార్త దినపత్రిక పాటించడం ఆనందించదగ్గ విషయం అన్నారు. సమావేశంలో వెంకట్ తదితరులు పాల్గొన్నారు.

## కోలనుభారతి క్షేత్రంలో భక్తుల రద్దీ

**కొత్తపల్లి, జూన్05, ప్రభాతవార్త ;** మూలానక్షత్రం సందర్భంగా కోలనుభారతి క్షేత్రంలో సోమవారము భక్తుల సందడి నెలకొంది. భక్తులు దూరప్రాంతలనుంచి కోలనుభారతి అమ్మవారిని అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. ఆలయ ప్రధాన అర్చకులు జింతాల శ్రీనివాస శర్మ అమ్మవారికి మంత్రోపదేశంతో, శాస్త్రోత్తంగా అభిషేకము, అర్చనలు ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఉన్న సప్తశివాలయలను దర్శించుకోన్నారు. అనంతరం 40 మందిచిన్నారులకు వారి తల్లిదండ్రులు బీజాక్షరాలు, అక్షరాభ్యాసాలు చేయించారు. ఆలయ సిబ్బంది పాల్గోన్నారు..



## తుగ్గలి ఎంపిడిఓగా భాద్యతలు స్వీకరించిన సావిత్రి



**తుగ్గలి, జూన్ 5, ప్రభాతవార్త :** తుగ్గలి ఎంపిడిఓగా కె సావిత్రి సోమవారం భాద్యతలు స్వీకరించారు. తుగ్గలిలో గత కొన్ని సంవత్సరాల నుండి ఎంపిడిఓ పోస్ట్ ఖాళీగా ఉండడంతో ఈఓఆర్‌డి వీర్రాజు ఇంచార్జ ఎంపిడిఓగా ఉన్నారు. అయితే ఆయనకు ఎంపిడిఓగా ప్రమోషన్ రావడంతో అనంతపురం జిల్లా ఎల్లనూరు ఎంపిడిఓగా పదోన్నతిపై వెళ్లారు. దీంతో గోస్పాడు ఎంపిడిఓ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ ఆఫీసరుగా పనిచేస్తున్న కె సావిత్రికు ప్రమోషన్ రావడంతో ఆమెను జిల్లా అధికారులు తుగ్గలి ఎంపిడిఓగా నియమించారు. ఈ సందర్భంగా భాద్యతలు స్వీకరించిన ఎంపిడిఓ సావిత్రి మాట్లాడుతూ మండలంలో అన్ని గ్రామాలను అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తానని అందుకు ప్రజా ప్రతినిధులు, మండల ప్రజలు, మండల పరిషత్ ఉద్యోగులు, సచివాలయ ఉద్యోగులు సహకారం అందించాలని ఆమె కోరారు.

## పర్యావరణాన్ని కాపాడుకుందాం - డిఎంఅండ్‌హెచ్ఓ



**నంద్యాల హాస్పటల్, జూన్ 5, ప్రభాతవార్త:** ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా సోమవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖ అధ్వర్యంలో జిల్లా వైద్య మరియు ఆరోగ్యశాఖాధికారి డా. ఆర్ వెంకటరమణ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రపంచ పర్యావరణ దినోత్సవాన్ని పురస్కరించుకొని మొక్కలు నాటారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్లాస్టిక్ కాలుష్యం నివారిద్దాం, ప్లాస్టిక్ వల్ల ఎన్నో అనారోగ్యాలకు గురికావాల్సి వస్తుందని ప్లాస్టిక్ వస్తువులను వాడి పరిసర ప్రాంతాల్లో పడివేయడం ద్వారా తరువాత వాటిని మూగజీవాలు ఆహారంగా స్వీకరించి చనిపోవడం జరుగుతుందని, నీటిలో కలిసినటువంటి ప్లాస్టిక్‌ను జలచరాలు స్వీకరించి చనిపోవడం జరుగుతుందని ఇది పర్యావరణానికి హానికరమని మనం ఏవరం ప్లాస్టిక్ సంబంధించినటువంటి వస్తువులను వాడరాదని గోనె సంచులను వాడాలని తెలియజేశారు. ఈసందర్భంగా ఆయన ప్రతిఒక్కరు ప్లాస్టిక్ రహిత వస్తువులు వాడాలని ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో ఎన్‌సిడి జిల్లా ప్రొగ్రామ్ అఫీసర్ డా. కాంతరావు నాయక్, అడ్మినిస్ట్రేటివ్ అఫీసర్ డా. చంద్రశేఖర్, డా. మాధవీలత, ఎన్‌టిసిపి సోషల్ వర్కర్ చిన్నవీరన్న, కమ్యూనిటీ హెల్త్ వర్కర్లు, జిల్లా వైద్యఆరోగ్యశాఖ సిబ్బంది పాల్గొన్నారు.

## మహిళ,బాలికపై దాడి చేసిన వారిపై వెంటనే కేసు నమోదు చేయాలి



**ఆలూరు, జూన్ 5, ప్రభాతవార్త :** ఆలూరు నియోజకవర్గంలోని హాలహర్వి మండలం కామినెహాల్ గ్రామంలో ఆదివారం రాత్రి 7గంటల సమయంలో మహిళ, మైనర్ బాలికపై అదే గ్రామానికి చెందిన కొందరు అఘాయిత్యానికి ప్రయత్నించి కొడవళ్లతో దాడి చేసిన వారిపై వెంటనే కేసు నమోదు చేయాలని సిపిఎం తాలుక నాయకులు కెపి నారాయణస్వామి అన్నారు. సోమవారం ఆలూరు ప్రభుత్వ వైద్యశాలలో చికిత్స పొందుతున్న మహిళ, బాలికను డివైఎఫ్ఐ, సిపిఎం, సిఐటియు, ఎస్ఎఫ్ఐ నాయకులు వారిని పరామర్శించారు. దాడి జరిగిన విషయాలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మైనర్ బాలికపై దాడిని ఖండిస్తూ ఇప్పటికైనా దాడి చేసిన వారిపై వెంటనే కేసు నమోదు చేసి అరెస్టు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు క్రిష్ణ, డివైఎఫ్ఐ నాయకులు మైనా, ఎస్ఎఫ్ఐ నాయకులు గోవర్ధన్ తదితరులున్నారు.

## వెంకటమ్మ మృతి పట్ల మాజీ ఎమ్మెల్సీ సంతాపం



**చాగలమర్రి, జూన్5, ప్రభాతవార్త:** మండలంలోని శెట్టివీడు గ్రామానికి చెందిన సీనియర్ వైఎస్సార్‌సీపీ నాయకురాలు వెంకటసుబ్బమ్మ(87)సోమవారం తెల్లవారుజామున అనారోగ్యంతో మృతి చెందింది. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్సీ గంగుల ప్రభాకర్‌రెడ్డి గ్రామానికి చేరుకుని ఆమె మృతదేహానికి పూలమాలవేసి నివాళులర్పించి వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఆయన వెంట ఎంపిపి వీరభద్రుడు, వైసీపా నాయకులు మండల కన్వీనర్ కుమార్‌రెడ్డి, గణేష్‌రెడ్డి, వెంకటరమణ, మనోహర్‌రెడ్డి, సూర్యనారాయణరెడ్డి తదితరులు ఉన్నారు.

## చిన్నారులను తల్లికి అప్పగించిన పోలీసులు



**ఆదోనిటౌన్, జూన్05, ప్రభాత వార్త ;** పట్టణంలోని ఎల్‌బీ స్ట్రీట్ ప్రధాన రహదారిలో దిక్కుతోచకుండా తిరుగుతున్న ఇద్దరు చిన్నారులను విద్యార్థి సంఘం నాయకుడు సూర్య సోమవారం ఆదోని వన్‌టౌన్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు విచారణ చేపట్టారు. ఎల్‌బీ స్ట్రీట్‌లోని వీరభద్ర, నందిని దంపతుల కుమార్తెలు అయిన హన్సిక, దీక్షలను కుటుంబ సభ్యులను పిలిపించి అప్పగించారు. ఎల్‌బీ స్ట్రీట్‌లో దిక్కుతోచకుండా తిరుగుతూ ఉన్న ఆ ఇద్దరు చిన్నారులను విద్యార్థి సంఘం నాయకుడు విచారించగా, ఏమీ సమాధానం చెప్పకపోతే వన్‌టౌన్ పోలీస్‌స్టేషన్కు అప్పగించినట్లు హెడ్‌కానిస్టేబుల్ మద్దిలేటి తెలిపారు. తల్లి నందినికి ఆ చిన్నారులను అప్పగించి, పిల్లలను జాగ్రత్తగా చూసుకోవాలని సూచనలును హెడ్‌కానిస్టేబుల్ తెలియజేశారు.

## గోరంట్ల గ్రామంలో గడపగడపకు మనప్రభుత్వం : ఎమ్మెల్యే డాక్టర్ సుధాకర్



**కోడుమూరు, జూన్ 5, ప్రభాతవార్త :** కోడుమూరు మండలం గోరంట్ల హంద్రీ నుంచి కొత్తపల్లికి వెళ్లేందుకు హంద్రీ నదిలో రూ.24 కోట్లతో చేపట్టుతున్న బ్రిడ్జీ నిర్మాణ పనులను సోమవారం కోడుమూరు ఎమ్మెల్యే డాక్టర్ జరదొడ్డి సుధాకర్ పరిశీలించారు. ముందుగా ఆయన గోరంట్ల గ్రామంలో గడప గడపకు మనప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈయన వెంట సర్పంచ్ బాలక్రిష్ణ, వైకాపా శ్రేణులు ఉన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలో ఇంటింటికి వెళ్లి అక్కడి జనంతో మాట్లాడారు. గత నాల్గేళ్లుగా జగనన్న ప్రభుత్వం ప్రజలకు అందించే పథకాలు అందుతున్నాయా లేదా అనే విషయాలతో ప్రజలను అడిగి తెలుసుకున్నారు. గోరంట్ల, కొత్తపల్లి గ్రామ ప్రజలు అంతా ఎంతో కాలం నుంచి ఎదురుచూస్తున్న బ్రిడ్జీ నిర్మాణ పనులు అనుకున్న సమయానికంతా పూర్తి అవుతాయన్నారు. ప్రస్తుత వేసవి కాలాన్ని దృష్టిలో పెట్టుకొని హంద్రీ నదీ తీర ప్రాంతాలలో ఉండే ప్రజలకు తీవ్ర స్థాయిలో మంచి నీటి ఇబ్బందులు తలెత్తుతున్నాయని, వీటిని దృష్టిలో పెట్టుకొని తాను గాజులదిన్నె ప్రాజెక్టు నుంచి హంద్రీ నదీ తీర ప్రాంతాలకు నీటి విడుదల చేయించానని చెప్పారు. ఈయన వెంట కోడుమూరు ఎంపిడివో చంద్రశేఖర్, వైకాపా నాయకులు లాయర్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.